# సూర్య

17 వ వసంతంలోకి

ఎన్టీఆర్ - కృష్ణా

బుధవారం 01 మే 2024 పేజీలు 12


## నేటి అవసరాలు తీరుస్తాం..రేపటి ఆకాంక్షలు సాకారం చేస్తాం

### ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య

నందిగామ, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:మూడు పార్టీలకు ప్రజలు, వివిధ వర్గాల నుంచి వచ్చిన వినతులు, అగ్ర నేతల ఆలోచనలు, వివిధ సంద



ర్భాల్లో ఇచ్చిన హామీల కలబోతగా మేనిఫెస్టో ఉంటుందని ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య స్పష్టం చేసారు. మంగళవారం నాడు నందిగామ పట్టణం 4,5,6 వార్డుల్లో ఇంటింటికీ విస్తృత పర్యటన చేపట్టారు. సూపర్ సిక్స్ పథకాల అమలు గురించి వివరించి ఓట్లను అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ, 'నేటి అవసరాలు తీరుస్తాం... రేపటి ఆకాంక్షలు సాకారం చేస్తాం' అన్న నినాదంతో మేనిఫెస్టో ఉంటుందన్నారు. అప్పులు, పన్నుల బాదుడుతో కాకుండా సంపద సృష్టితో సంక్షేమం ఇస్తామన్నది కూటమి ఆలోచన అని వివరించారు.రాష్ట్ర సమగ్ర అభివృద్ధితో పాటు ప్రజల తరువాయి 2లో..

### ఉదయభాను ఎన్నికల ప్రచారానికి

## జన నీరాజనాలు

- -జన జాతరగా ప్రచార ర్యాలీ
- -పూలతో స్వాగతం పలికిన మహిళలు
- -పేట అభివృద్ధి నాతోనే సాధ్యం: సామినేని
- -ప్రతి ఇంటికి మంచి జరిగితేనే మరో మారు ఆశీర్వదించండి



పెనుగంచిప్రోలు, ఏప్రిల్30, మేజర్ న్యూస్: నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే సత్తా తనకే ఉందని, గతంలో తాను పది సంవత్సరాలు శాసనసభ్యునిగా పనిచేసిన కాలంలో, అలాగే ఈ ఐదు తరువాయి 2లో..

## ఓట్లు చీల్చేందుకు వైసీపీ పన్నిన కొత్త డ్రామా!

- -ప్రజలు తిప్పి కొట్టటానికి సిద్ధంగా వున్నారు
- -17వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం
- -ప్రచారంలో పాల్గొన్న కేశినేని శివనాథ్, గద్దె రామ్మోహన్
- -గాజు గ్లాసు గుర్తు ఫ్రీ సింబల్ చేయటంపై అభ్యంతరాలు
- -ఓట్లు చీల్చేందుకు ఈ కుట్రకు తెరలేపిన వైసిపి

విజయవాడ,మేజర్న్యూస్ : జగన్ కి తనపై రాష్ట్ర వ్యాప్తంగా వున్న ప్రజా వ్యతిరేకత అర్థమైంది. జగన్ ను వైసిపి మేనిఫెస్టో కూడా కాపాడలేదని తెలిపోయింది. అందుకే ఇప్పుడు ఎన్డీయే కూటమి అభ్యర్థుల ఓట్లు చీల్చేందుకు కొత్త కుట్రకు వైసిపి తెరలేపింది. గాజు గ్లాసు గుర్తు ఫ్రీ సింబల్ చేయటంపై ఆర్.వో అధికారులు పునఃసమీక్ష చేయాలని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ కోరారు. తూర్పు నియోజకవర్గం 17వ డివిజన్ రాణిగారితోటలో కేశినేని శివనాథ్, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్ తో కలిసి మంగళవారం ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారం బాపనయ్య నగర్ శ్రీ కృష్ణదేవరాయ స్కూల్ దగ్గర మొదలై, గుండు సత్యం వారి వీధి, గుడ్ మార్నిగ్ స్ట్రీట్, నాగ పుట్ట రోడ్, రాణి రంగమ్మ వీధి, సిద్దెం నాగేంద్ర రోడ్డు, వాణి షామియానా రోడ్ లలో సాగింది. వీరి ప్రచారానికి ప్రజల నుంచి విశేషస్పందన లభించింది. మహిళలకు మంగళహారతులు పట్టారు. ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాలు అందజేసి చంద్రబాబు అధికారంలోకి రాగానే అందజేయబోయే పథకాలు వివరించి..రెండు ఓట్లు సైకిల్ గుర్తు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ వైసిపి ఎన్నికుట్రలు పన్నినా ప్రజలు అప్రమత్తతో వున్నారు. ఎన్డీయే అభ్యర్థుల్ని భారీ మెజార్టీతో గెలిపించబోతున్నారు. ఇక తూర్పు



నియోజకవర్గంలో కృష్ణలంక కరకట్ట ప్రాంతంలో రిటైనింగ్ వాల్ గద్దె రామ్మోహన్ హయంలో ప్రారంభమైంది. కొంతమంది ఈ ప్రాంతంలో అసాంఘిక శక్తుల్ని పెంచటంతో పాటు, గంజాయికి అడ్డా మార్చాలనుకుంటున్నారు. వారి ఆటలు సాగవని..ప్రజలకు విధ్వంసాన్ని, వినాశాన్ని కోరుకోవటంలేదు. ప్రజలు వారి బిడ్డల భవిష్యత్తును కోరుకుంటూ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలనుకుంటు తరువాయి 2లో..

## రాష్ట్ర ప్రజలంతా జగన్ పక్షానే: షేక్ ఆసిఫ్

విజయవాడ పశ్చిమ, మేజర్ న్యూస్: పశ్చిమనియోజకవర్గం 41వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ ఎండీ.ఇర్ఫాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకి ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయవాడ వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ తో కలిసి పాల్గొన్న విజయవాడ వైఎస్ఆర్సిపి పార్లమెంట్ అభ్యర్థి ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని).ఈ సందర్భంగా కేశినేని నాని మీడియాతో మాట్లాడుతూఅబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నటువంటి వ్యక్తి చంద్రబాబు నాయుడు.ఇచ్చిన హామీలు కంటే ఎక్కువగా అభివృద్ధి సంక్షేమం అందిస్తున్నటువంటి వ్యక్తి,ప్రజా పాలకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.ప్రజలకు మంచి చేసే విషయంలో ఫెయిల్ అయినటువంటి వ్యక్తి చంద్రబాబు నాయుడు. కూటమిలో భాగంగా అధికారం కోసం 6500 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయాలని చూస్తున్న వ్యక్తి చంద్రబాబు అని అన్నారు.ఆసిఫ్ మాట్లాడుతూ ప్రజలు జగన్ పక్షానే ఉన్నారనీ, విజయవాడ పశ్చిమ నియోజక వర్గం కూటమిలో బీజేపీ కమలం గుర్తుపై ఎమ్మెల్యే



అభ్యర్థిగా ఒక బ్యాంకు దొంగ, ప్రజా సొమ్మును కాజేసి పోటీ చేస్తున్నటువంటి వ్యక్తి సుజన చౌదరి.సుజన చౌదరి గురువు చంద్రబాబు నాయుడు.సుద్దపూస సుజనా చౌదరి. అతి సామాన్యుడిని,వైయస్సార్ కార్యకర్తని అయినటువంటి అసిఫ్ పై పోటీకి దిగాడు.అమరావతిని సింగపూర్ చేస్తా అని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు.ఇక్కడ ఉన్న కొండలన్నీ తీసేసి పేదవాళ్లందరినీ బయటికి పంపించి పశ్చిమని సింగపూర్ చేస్తాను అని తన గురువు చంద్రబాబు బాటలోనే కథలు చెప్తున్నా వ్యక్తి సుజన.పశ్చిమ నియోజకవర్గ ప్రజలు సుజన చౌదరికి బుద్ధి చెప్పి అసిఫ్ భాయ్ నీ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని తెలియజేశారు.అలాగే రాష్ట్రంలో 175/175 స్థానాలు గెలవబోతున్నం అని ఆసిఫ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండి నాగేంద్ర పుణ్యశీల,జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ జమల పూర్ణమ్మ,దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, జిల్లావక్ఫ్ బోర్డు తరువాయి 2లో..

## జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించాల్సిందే

### బొండా ఉమామహే శ్వరరావు

విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 59వ డివిజన్ లూనా సెంటర్ వద్ద నుండి సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు భవిష్యత్తుకు గ్యారెంటీ అంటూ, పాదయాత్రగా ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాల ద్వారా వివరించే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు,సెంట్రల్ నియోజకవర్గ బిజెపి



జనసేన బలపరిచిన తెలుగుదేశం అభ్యర్థి బొండా ఉమామహే శ్వరరావు ,జనసేన సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త బొలిశెట్టి వంశీకృష్ణ ,భారతీయ జనతా పార్టీ సెంట్రల్ నియోజకవర్గ కన్వీనర్ నామిశెట్టి వెంకట్ హాజరయ్యారు.ఈ సందర్భంగా బోండా ఉమ మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ఈ సెంట్రల్ నియోజకవర్గంలో తాను అధికారంలో ఉండగా జరిగిన అభివృద్దే తప్ప, ఈ వైసిపి పాలన లో ఒక్కశాతం కూడా పనులు ముందుకు సాగలేదని, చంద్రబాబునాయుడు అనుభవమున్న వ్యక్తి,పవన్ కళ్యాణ్ నిబద్ధత కలిగిన వ్యక్తి, వీరిరువురి కలయిక రానున్న రోజులలో ప్రజలకు మేలు చేయబోతుందని,జనసేన, తెలుగుదేశం కలయికతో వైసీపీ పార్టీ నేతలకు గుండెల్లో దడ మొదలయ్యిందని పేర్కొన్నారు. ఈరోజు మహిళల సమస్యలు తెలుసుకోవడానికి తెలుగుదేశం పార్టీ నాయకులుగా మేము ఇంటి-ఇంటికి వెళ్తుంటే , మహిళలు తమ బాధలు చెప్పుకుంటున్నారని,అనేక సమస్యలు నిత్యావసర ధరలు పప్పు, ఉప్పు, సరుకులు అన్ని ఆకాశాన్ని అంటుతున్నాయని, తెలుగుదేశం ప్రభుత్వంలో రూ.500 రూపాయలు వచ్చే కరెంటు చార్జీలు ఈరోజున రూ.2000 వరకు వస్తుందని కూలి పనులు చేసుకునే వారు ఎలా కడతారని ప్రశ్నించారు.దీనికి తరువాయి 2లో..

## ఆలోచించి అభివృద్ధికి ఓటు వేయండి

### ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు

నందిగామ, ఏప్రిల్ 30,మేజర్ న్యూస్: పట్టణంలోని మెయిన్ బజార్ 19వ



వార్డులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి.. ప్రతి గడపకు తిరుగుతూ,ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తరువాయి 2లో..

## (మొదటిపేజీ తరువాయి)

## నేటి అవసరాలు తీరుస్తాం..రేపటి ఆకాంక్షలు సాకారం చేస్తాం

వ్యక్తిగత జీవితాల్లో మార్పు తెచ్చేలా ఒకో పథకం, కార్యక్రమం ఉంటాయన్నారు. లబ్ధిదారుల, రాష్ట్ర రాబడులు, నిధుల లభ్యత తదితర



అంశాలపై లోతైన కసరత్తు తర్వాతే పథకాల డిజైన్ జరిగిందన్నారు.రాష్ట్రం మీద, ప్రజల మీద మమకారం ఉండాలి. ఇవి చంద్రబాబుకు ఉన్నాయి కాబట్టి సంపదను పెంచి చూపించారని, జగన్‌కు ఇందులో ఒక్కటి కూడా లేవు అని ఎద్దేవా చేసారు. అందుకే ఉన్న వృద్ధి కూడా దిగజారిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలో ఉన్న కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్లు చీల్చేందుకు వైసీపీ పన్నిన కొత్త డ్రామా!

న్నారని తెలిపారు. ఈ నియోజకవర్గంలోనే కాదు.. ఈ 17వ డివిజన్ లో



కూడా చాలా సమస్యలు వున్నాయి..వాటిని అధికారంలోకి రాగానే గద్దె రామ్మోహన్ తో కలిసి పరిష్కరిస్తానని తెలియజేశారు. అనంతరం గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ జగన్ కి శిక్ష పడాలని వారి కుటుంబ సభ్యులే కోరుకుంటున్నారని తెలిపారు. జగన్ మేనిఫెస్టో మూడు రాజధానులకి అనుకూలంగా, అమరావతి రాజధానికి వ్యతిరేకంగా వుందని మండిపడ్డారు. గత ఐదేళ్లుగా అభివృద్ధికి దూరంగా వున్న ప్రజలు ఈ సారి చంద్రబాబును గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి స్వాగతం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షురాలు రాయి రంగమ్మ, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, బిజెపి తూర్పు నియోజకవర్గ కన్వీనర్ పోతంశెట్టి నాగేశ్వరరావు, జనసేన పార్టీ నగర కార్యదర్శి గుండు రాము, జనసేన పార్టీ 17వ డివిజన్ అధ్యక్షుడు లంకలపల్లి వెంకటరావు, జనసేన పార్టీ 18వ డివిజన్ అధ్యక్షుడు వేముల వెంకటేష్, బిజెపి డివిజన్ మండలాధ్యక్షుడు పైడి నారాయణ స్వామి లతో పాటు బిజెపి, జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉదయభాను ప్రచారానికి జన నీరాజనాలు

సంవత్సరాల పాలనలో ఎంతో అభివృద్ధి చేశానని, గత పది సంవత్సరాల క్రితం మొదలుపెట్టిన ఎన్నో పనులను తిరిగి పది సంవత్సరాల తర్వాత తానే ఆ పనులను పూర్తి చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను తెలిపారు.పెనుగంచిప్రోలు మండలం, తోటచర్ల,



వెంకటాపురం, పొన్నవరం గ్రామాలలో ఎన్నికల ప్రచార ర్యాలీని ఉదయభాను నిర్వహించారు. గ్రామాలలోని ప్రచార రథంపై తిరుగుతూ ప్రజలకు జరిగిన మంచిని వివరిస్తూ, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని తెలుపుతూ తనకు, ఎంపీ కేశినేని నాని కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ముందుకు సాగారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన మేనిఫెస్టో రాష్ట్రంలోని ప్రజలందరికీ ఉపయోగపడేలా ఉందని, గతంలో కంటే మరింత మెరుగ్గా జగనన్న పాలన సాగనున్నదని అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని అన్నారు. అందులో తోటచర్ల గ్రామంలో 43 లక్షలతో సచివాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పొన్నవరం గ్రామం నందు గ్రామస్తులు డెంగ్యూతో బాధపడుతున్నారనే విషయాన్ని తెలుసుకొని 10 లక్షలు కేటాయించి సైడు డ్రైన్లు నిర్మించామన్నారు. అభివృద్ధి చేసింది వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వమేనని దీనిని ప్రజలందరూ గమనించాలని అన్నారు. జగనన్న మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల తోపాటు ఇవ్వని హామీలు కూడా నెరవేర్చారని మరోసారి జగనన్నను మీరందరూ ఆశీర్వదించాలని ఉదయభాను కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నరు.

## రాష్ట్ర ప్రజలంతా జగన్ పక్షానే: షేక్ ఆసిఫ్

చైర్మన్ షేక్ గౌస్ మొహిదీన్, కార్పొరేటర్లు అర్షద్ ,ఆంజనేయ రెడ్డి, కోటిరెడ్డి,



చలపతిరావు, రాష్ట్ర కార్యదర్శి జీఎంసీ భాష, ఎస్సీ నగర అధ్యక్షులు భూదాల శీను,అబ్దుల్ వహాబ్, బత్తుల పాండు, భాషి.డివిజన్ నాయకులు, కరిముల్లా, ఇస్మాయిల్,అజిత్ , రాజు, ఆనంద్, కలీం, గౌస్, రెహమాన్ ఇషాక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించాల్సిందే

తోడు ఎప్పుడు కూడా గత ప్రభుత్వాలు ఏవి కనీవినీ ఎరుగని రీతిలో కరెంటు చార్జీలు, ఇంటి పన్ను ,నీటి పన్ను, అలాగే ఎప్పుడు కలలో కూడా ఊహించలేనటువంటి చెత్త మీద పన్నేసినటువంటి ఈ ప్రభుత్వం,ప్రజలపై మరింత భారాన్ని మోపి పసి పిల్లలు తాగే పాల మీద లీటరుకు రూ.10 రూపాయలు పైనే పెంచారని...

తెలుగుదేశం పార్టీ కి మాత్రమే సంపద పెంచడం అభివృద్ధి చేయడం తెలుసని, సంక్షేమం–అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా ఒక్క నారా చంద్రబాబు కి మాత్రమే ఉందని, ప్రజాభిప్రాయం కూడా అదే అని,నవరత్నాలపై జగన్ రెడ్డి చెప్పిన గొప్పలన్నీ ఆచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయని, జాబ్ క్యాలండర్ అని చెప్పి యువతను మోసం చేశారని, వారంలో సీపీఎస్ రద్దని, జిపిఎస్ తీసుకువచ్చారని,చివరకు అదీ లేక నిరుద్యోగులను మోసం చేసినది జగన్మోహన్ రెడ్డిని తెలిపారు.ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జీతాలు, పెన్షన్ లు కూడా వచ్చే పరిస్థితి లేదు అని. ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నిజస్వరూపం ఈ 4 సంవత్సరాల 9 నెలల కాలం లొనే బట్టబయలైందని ఈ వైసీపీ వచ్చిన తర్వాత దెబ్బతిన్నటు వంటి పేద బడుగు బలహీనవర్గాల కు నారా చంద్రబాబునాయుడు అయితేనే న్యాయం చేస్తారని, నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీ మాత్రమే ప్రజలకు ఎప్పుడు తోడుగా నిలబడ్డాయని కాబట్టి గెలుపు మనదే అని అన్నారు.ఇంకా ప్రజలు అమాయకులనే భ్రమలో ధీమాతో తాను ఏమి చెప్పినా నమ్ముతారనుకుంటున్నారు అని,సెంట్రల్ నియోజకవర్గంలో భవన నిర్మాణ కార్మికులు దాదాపు 50 వేల మంది నివసిస్తున్నారని, గత ప్రభుత్వ హయాంలో ఉచితంగా ఇచ్చిన ఇసుకని ఈరోజు 20,000 టూ 30,000 చేసి, లోడు కొనుగోలు చేయలేక, కాంట్రాక్టర్లు పనులు ఆపేయడంతో పనులు లేక నిర్మాణరంగం కుదేలు అయిపోయి భవన నిర్మాణ కార్మికులు పస్తులు ఉంటున్నారని తెలియజేసారు.టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులుచంద్రబాబు , జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గా సంయుక్తంగా ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో కు సంబంధించినటువంటి హామీ జనసేన, తెలుగుదేశం పాంప్లెట్లను మరియు బాండ్లను అర్హత కలిగిన ప్రజానీకానికి అందజేస్తామని తెలిపారు.

దీనిలో మహిళలందరికీ బస్సులో ఉచిత ప్రయాణం, తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలు చొప్పున ఇవ్వడం, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు ఇవ్వడం, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతుకు సంవత్సరానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం,20 లక్షల మంది యువతకు ఉపాధి నిరుద్యోగులకు యువకులం నిధి నుంచి నెలకు 3,000 నిరుద్యోగ భృతి, ఇంటింటికి మంచినీరు పథకం, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండ, అలాగే పేదలను సంపన్నులను చేసే %ూ%4 ఐదేళ్లలో కనీసం రెట్టింపు ఆదాయం గురించి పూర్ %ుశీ% రిచ్ అనే పథకాలు వంటివి వారికి వివరించడం జరిగినది అని తెలిపారు...

ఈ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది, ముఖ్యమంత్రి పదవి పోయిన రోజున వెళ్లి జైల్లో కూర్చుంటాడు,మనం అడిగే వాటికి సమాధానం చెప్పుకోలేక కింద స్థాయి కార్యకర్తల దగ్గర నుంచి పైస్తాయి నారా చంద్రబాబు నాయుడు వరకు అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపి ఇబ్బందులు గురి చేరని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బంగారు నాయుడు, జాన్ వలి,వేల్పుల రాజేష్, ఫర్విన్,చల్లగాలి అనిల్,బెజవాడ డేవిడ్,ఏనుబర బుజ్జి,పులివేముల భాస్కర్,ఏనుబర చంద్రం,బి నాగేశ్వరరావు,గండి ఇందిరా,లలిత,తదితరులు పాల్గొన్నారు.

## ఆలోచించి అభివృద్ధికి ఓటు వేయండి

మాట్లాడుతూ జగనన్న పాలనలోఎమ్మెల్యేగా నా ఐదేళ్ల పదవీకాలంలో నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశా, ముఖ్యంగా గత నందిగామను – ప్రస్తుత నందిగామను పోల్చుకుంటే ఎంత అభివృద్ధి జరిగిందో స్పష్టంగా కనబడుతుంది.నందిగామకు రెవిన్యూ డివిజన్ సాధించాం.. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, వంద పడకల ఆసుపత్రి మంజూరు, రూ.1.30 కోట్లతో శివాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కేంద్రీయ విద్యాలయం మంజూరు, నగర పంచాయతీ నుండి మున్సిపాలిటీగా అప్ గ్రేడేషన్, అనాసాగరం– డివిఆర్ కాలనీలలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేసాము.బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని అత్యాధునికంగా అభివృద్ధి చేశాం,నిరుపేదల సొంతింటి కల సాకారం చేసే విధంగా పట్టణ పరిధిలో 3 లే అవుట్లలో ఇల్లు లేని పేదలకు 2250 మందికి ఉచితంగా ఇళ్ల పట్టాలు అందజేశాం.. నాడు –నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశాం అన్నారు.నాకు ఓటేయండి మీకు మంచి చేస్తాను అని.. గత రాజకీయ



పార్టీల నాయకుల మాదిరిగా కాకుండా నేను మీకు మంచి చేశాను, చేస్తూనే ఉంటాను.నేను మీకు మంచి చేశాను అని పూర్తిగా నమ్మితేనే నన్ను ఆశీర్వదించండి అని కోరుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కు 72 గంటల ముందు

# రాజకీయ ప్రచార బల్క్ ఎస్ఎంఎస్ లు వాయిస్ మెసేజ్ లు నిలుపు చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం, మేజర్న్యూస్ : ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా పోలింగ్ కు 72 గంటల ముందు రాజకీయ ప్రచార బల్క్ ఎస్ఎంఎస్ లు, వాయిస్ మెసేజ్ లు నిలుపు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సర్వీస్ ప్రొవైడర్స్ కు సూచించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్లో తమ చాంబర్లో వివిధ నెట్వర్క్ సర్వీస్ ప్రొవైడర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 13వ తేదీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్న దృష్ట్యా, పోలింగ్ తేదీకి 72 గంటల ముందు అంటే మే నెల 10వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు వారి రాజకీయ ప్రచార ప్రకటనలకు సంబంధించిన బల్క్ ఎస్ఎంఎస్ లు, వాయిస్ మెసేజ్ లను పంపకూడదని, అలా పంపితే ప్రవర్తన నియమావళి



ఉల్లంఘనలుగా పరిగణించబడతాయని, కావున వాటిని నిలువరించాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వివిధ నెట్వర్క్ ప్రొవైడర్స్ కు కలెక్టర్ సూచించారు. మే 10వ తేదీ కంటే ముందు బల్క్ ఎస్ఎంఎస్ లు, వాయిస్ మెసేజ్ లు పంపాలంటే ఎంసీఎంసీ నుండి ప్రీ సర్టిఫికేషన్ పొందవలసి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె. చంద్రశేఖర రావు, కమ్యూనికేషన్ నోడల్ అధికారి ఎస్. ఎస్. కృష్ణ, ఎంసిసి నోడల్ అధికారి హాజీబేగ్, మీడియా నోడల్ అధికారి



ఎంకటేశ్వర ప్రసాద్, బిఎస్ఎన్ఎల్ ఏజీఎం ఈ. శ్రీనివాసరావు, ఏపీ ఫైబర్ నెట్ ప్రతినిధి అబ్బాస్ హుస్సేన్, ఎయిర్టెల్ మేనేజర్ కే శ్యాంబాబు, ఎయిర్టెల్ వైఫై ప్రతినిధి లక్ష్మీనారాయణ, జియో నెట్వర్క్ ప్రతినిధి రవి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు నిర్వీర్యం

జిల్లాపరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ

విజయవాడ తూర్పు , మేజర్ న్యూస్: గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీల ప్రాంతాల అభివృద్ధికి సబ్ప్లన్ నిధులు కేటాయించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, జగన్ అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ



సబ్ప్లన్ నిధులతో ఒక్క పనికూడా చేయలదేని జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ పేర్కొన్నారు.మంగళవారం 7వ డివిజన్ శిఖామణి సెంటర్ నుంచి కూటమి అభ్యర్థులు గద్దె రామమోహన్ను ఎమ్మెల్యేగా, కేశినేని చిన్నిని ఎం.పిగా గెలిపించాలని కోరుతూ జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ, గద్దె హేమాన్నుత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం వచ్చాక అందించే సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు అధికంగా నివశించే ప్రాంతాల్లో వారికి అవసరమైన రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, హాస్టల్స్తో పాటు పలు మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగేదన్నారు. దాంతో వారికి సాధరణ అభివృద్ధితో పాటు ఈ నిధులతో మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరిగేవన్నారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నా ఎస్సీ, ఎస్టీలు అంటూ వారిని ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారే గాని, వారి ప్రాంతాల అభివృద్ధికి ఏ మాత్రం శ్రద్ద చూపడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా అందించే సబ్సిడీ లోన్లు కూడా అటకెక్కించారన్నారు. గతంలో గద్దె రామమోహన్ నేతృత్వంలో సబ్ప్లేన్ నిధులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, ఇంకేమైనా ఉంటే వాటిని కూడా రాబోయే కాలంలో పూర్తి చేసేవిధంగా డివిజన్ మ్యానిఫెస్టో తయారు చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా గద్దె రామమోహన్, ఎం.పిగా కేశినేని చిన్నిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గద్దె అనురాధ కోరారు.ఈ కార్యక్రమంలో గుమ్మడి గురుప్రసాద్, సొంగా సంజయ్వర్మ, దోమకొండ జ్యోతి, కొండపల్లి లక్ష్మణరావు, కూరపాటి దిలీప్, నాగుమోతు రాజా, పెనుగొండ శ్రీను వసంత రాయలు, నాగుమోతు రాజా, చీలి జగన్, నందిగం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్ర యాదవ్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### శేకుబోయిన సుబ్రమణ్యం

మచిలీపట్నం, మేజర్న్యూస్ : భారతీయ చైతన్య యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని శేకుబోయిన సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఈడేపల్లి కృష్ణాజిల్లా బి.సి సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన




సమావేశంలో జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ వెనుకబడిన కులాల వారు రాజకీయంగా ఎదగడం వై.సి.పి పాలకులకు ఇష్టం లేదని విమర్శించారు. రామచంద్ర యాదవ్ పై జరిగిన దాడి దీనికి ఒక ఉదాహరణ అన్నారు. దేశంలో ఎన్నో రాజకీయ పార్టీలు, ఎంతోమంది రాజకీయ నాయకులు ఉంటారన్నారు. వారిని కులమతాలకు అతీతంగా ఎన్నికల బరిలో రాజ్యాంగబద్ధంగా ఎదుర్కొని ఎన్నికల్లో విజయం సాధించి చూపాలే తప్ప దాడులు సమంజసం కాదన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరులో రామచంద్ర యాదవ్ ను ఎదురుకోలేక గుండాలతో దాడి చేయించారని ఆరోపించారు. సాక్షాత్తు పోలీస్ స్టేషన్ వద్ద దాడి జరిగినప్పటికీ చర్యలు లేకపోవడం పట్ల సుబ్రహ్మణ్యం పలు అనుమానాలు వ్యక్తపరిచారు. సీ.ఎం జగన్ పై గులకరాయి దాడి అంశంలో హై టెన్షన్ సృష్టించిన పోలీసులు, రామచంద్ర యాదవ్ పై జరిగిన హత్యయత్నం పై పోలీసులు ఎందుకు తగిన చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో జయాపజయాలను నిర్దేశించే సత్తా ఉన్న బీ.సీ లపై దాడులు చేస్తే ఏ రాజకీయ పార్టీ అయినా తమ ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బీ.సీ.వై పార్టీ వాహనాలను తగలబెట్టి, వారి అనుచరులను తీవ్రంగా కొట్టి, పార్టీ అధినేతపై హత్యయత్నానికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మురాల వెంకటేశ్వరరావు, నిక్కు రాధాకృష్ణ, జన్ను గోవిందు, అమీన్ ఇమ్రాన్, ఎం. పవన్, తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ పరిశీలకులను కలిసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం, మేజర్న్యూస్ : మచిలీపట్నం లోక్ సభ స్థానానికి పోలీస్ పరిశీలకులు ప్రసాద్ ప్రలాద్ అక్కనోరు ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా



కలెక్టర్ డీకే బాలాజీ మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణ గురించిన పలు అంశాలు కలెక్టర్ వారికి వివరించారు.

## పశ్చిమ సీటు గెలిచి జగనన్నకు బహుమతిగా అందిస్తాం

### ఆసిఫ్ను మర్యాదపూర్వకంగా కలిసిన పోతిన మహేష్

విజయవాడ పశ్చిమ, మేజర్ న్యూస్ : పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి వైఎస్ జగన్మోహన్రెడ్డికి బహుమతిగా అందిస్తామని అసెంబ్లీ అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. షేక్ ఆసిఫ్ను భవానీపురం



పార్టీ కార్యాలయంలో ఇటీవల వైసీపీలో చేరిన పోతిన మహేష్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ను ఆసిఫ్ స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం కార్యాలయంలో పార్టీ అంశాలపై ఇరువురు చర్చించారు. మహేష్ మాట్లాడుతూ అభ్యర్థి షేక్ ఆసిఫ్ను అఖండ మెజార్టీతో గెలిపించటానికి తాను కృషి చేస్తానని, ఈ సీటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి బహుమతిగా అందిస్తామని చెప్పారు.

## పదవీ విరమణ పొందిన అధికారులకు ఘనమైన వీడ్కోలు

విజయవాడ, మేజర్ న్యూస్ : విజయవాడ నగరపాలక సంస్థ నందు వివిధ హోదాలలో ఉత్తమ సేవలను అందించి మంగళవారం పదవీ విరమణ పొందిన రికార్డ్ అసిస్టెంట్ కె .వి రత్నం, టైమ్ స్కేల్ ఎన్.ఎమ్.ఆర్ బి.రాధ లను విజయవాడ నగరపాలక సంస్థ మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. సంస్థఅసోసియేషన్ హాలు నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమమునకు నగరపాలక సంస్థ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ నరసింహ మూర్తి ముఖ్య అతిథులుగా పాల్గొని ఇరువురు



ఉద్యోగులను శాలువాలతో సత్కరించి వారు చేసిన సేవలను కొనియాడారు. అదే విధముగా విధి నిర్వహణలో బాధ్యతా యుతముగా వారి యొక్క విధులను నిర్వర్తించి అధికారుల మన్ననలను పొంది తోటి ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని సహ ఉద్యోగులు వారి సేవలను ప్రసంశించారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగస్థులు, అధికారులు అందరూ విచ్చేసి జయప్రదం చేసినందుకు విజయవాడ నగరపాలక సంస్థ మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమములో అసోసియేషన్ ప్రెసిడెంట్ ధారా రాంబాబు, జనరల్ సెక్రటరీ ఎస్.వి.ఎస్.చలం, వైస్ ప్రెసిడెంట్ మురళి, జాయింట్ సెక్రటరీ ప్రతాప్ కుమార్, కోశాధికారి సిహెచ్.నాగరాజు %ఉ% ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గుర్రం వెంకటేశ్వర రావు, బి.రాజేంద్ర చేతన్, కొమర కిషోర్, ఆర్.జి.అశోక్, వి. గోపాల కృష్ణ %ఉ% చీఫ్ అడ్వైజర్ రమణ రెడ్డి, బి.వి.ఎస్.బృంద, సుబ్బారావు, రఘు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్మోహన్ రెడ్డి అవ్వ తాతల పింఛన్ల పంపిణీలో కూడా డ్రామాలు

**అవ్వ తాతల కష్టాలు చూసి ఆనాడు పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టిందే తెలుగుదేశం ప్రభుత్వం**

మచిలీపట్నం,మేజర్ న్యూస్: నగర కార్పొరేషన్ 15వ డివిజన్ తెలుగుదేశం పార్టీలి లికార్యాలయంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, పల్లపాటి సుబ్రహ్మణ్యం, తెలుగుదేశంలి లిపార్టీ మచిలీపట్నం నగర కార్పొరేటర్, మరకాని సమతా కీర్తి, తెలుగుదేశం పార్టీ తెలుగు యువత రాష్ట్ర నాయకుడు,లి లి15వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, హసీం బేగ్,తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, టిడిపి నాయకులు, గనిపి శెట్టి గోపాల్, మంచాల రాంబాబు, నల్లారిలి లిమురళీకృష్ణ తదితరులు నిర్వహించినలి లిమీడియా సమావేశంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం మీడియాతో మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ సమయంలో 30 మంది మృతిచెందిన ఇంకా వైసీపీ ప్రభుత్వం కళ్లు తెరవలేదు అన్నారు. ఇంటి వద్దనే సచివాలయ కార్యదర్శులతో పింఛన్లు పంపిణీ చేయించాలని డిమాండ్ చేశారు. బలవంతంగా వాలంటీర్లతో రాజీనామాలు చేయించి వైసిపి పాలకులు వారి పొట్ట కొట్టారు అని మండిపడ్డారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి నాలుగు వేల



రూపాయల పెన్షన్ అందిస్తా మన్నారు. లిమచిలీపట్నం నగర కార్పొరేషన్ ప్రతిపక్ష నేత మరకాని సమతా కీర్తి మీడియాతో మాట్లాడుతూ... మండుటెండలో వృద్ధులు బ్యాంకుల చుట్టూ తిరగలేరు అన్నారు. పవన్ కళ్యాణ్ సినిమా టిక్కెట్లు రెవెన్యూ సిబ్బందితో వైసీపీ ప్రభుత్వం అమ్మించంగా లేనిది, అవ్వ తాతల పెన్షన్ ఇంటికి తెచ్చి ఇవ్వలేరా అని పాలకులను ప్రశ్నించారు. 200 రూపాయల పెన్షన్ 2000 చేసిన ఘనత చంద్రబాబుదని, అధికారంలోకి రాగానే 3000 చేస్తానని జగన్మోహన్ రెడ్డి పెన్షన్ ఐదేళ్లకు మూడు వేలు చేసిన విషయాన్ని అవ్వ తాతలు గ్రహించాలి అన్నారు. ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గడిచిన ఏప్రిల్ నెల నుంచి అవ్వ తాతల పెన్షన్ నాలుగు వేలు ఇవ్వడం జరుగుతుందని చంద్రబాబు ప్రకటించారు అన్నారు. మాటకు కట్టుబడి పని చేసే వ్యక్తి చంద్రబాబు అని అలాంటి చంద్రబాబు నాయకత్వాన్ని మనందరం బలపరిచి, ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికలలో అధికారంలోకి తెచ్చేలాగా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలి అన్నారు.

## యనమలకుదురులో జోగి రోహిత్ ప్రచారం

తాడిగడప,మేజర్ న్యూస్: పట్టణంలోని యనమలకుదురు నందు ఇళ్లను సందర్శిస్తూ " గడప గడపకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ " కార్యక్రమంలో పాల్గొని, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న



సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ ఏమైనా సమస్యలు ఉంటే త్వరలో పరిష్కారం చూపుతామని జోగి రోహిత్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రీనగర్ కాలనీలో వైస్సార్సీపీ ప్రచారం

విజయవాడ సెంట్రల్ ,మేజర్ న్యూస్:వైఎస్ఆర్సిపి సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు,ఎంపీ అభ్యర్థి కేశినేని నాని గెలుపు కోసం వెలంపల్లి సోదరుడి సతీమణి శ్రీ లక్ష్మి,కేశినేని నాని సతీమణి కేశినేని పావని తదితర కుటుంబ సభ్యులు 31వ డివిజన్ కార్పొరేటర్ పెనుమత్స శిరీష



సత్యంతో కలిసి స్థానిక వాంబే కాలనీ తదితర ప్రాంతాలలో పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి వెలంపల్లి శ్రీనివాసరావు,కేశినేని నాని ని ఆదరించి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. జగనన్న నిలబెట్టిన మన అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావుని,కేశినేని నాని నియోజకవర్గ ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 31వ డివిజన్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు వెలంపల్లి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు వినియోగం కీలకం

**జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి**

జగ్గయ్యపేట, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్: జగ్గయ్యపేటనియోజక వర్గం, పెనుగంచిప్రోలు మండల పరిధిలో జగ్గయ్యపేట రిటర్నింగ్ ఆఫీసర్



ఆధ్వర్యంలో నిర్వహించిన స్వీప్ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం నుండి కొత్త యువ ఓటర్లు ర్యాలీగా బయలుదేరి పోలీస్ స్టేషన్ సెంటర్ చేరుకుని అక్కడ యువ మహిళా ఓటర్లు, కొత్త ఓటర్లతో మానవ హారం నిర్వహించారు. ఈ ర్యాలీలో మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు నరేందర్ సింగ్ బాలి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించు కోవాలని ప్రోత్సహించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు చాలా ముఖ్యమైనదని, అధిక ఓటింగ్ శాతాన్ని నమోదు చేయడం ద్వారా ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఓటు ప్రాముఖ్యత, ఓటరు బాధ్యత, ఓటుహక్కును ఎలా వినియోగించుకోవాలనే దానిపై అవగాహన కల్పించారు. కొత్త ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో యువ ఓటర్లు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు పలువురిని ఆకర్షించాయి. కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జి.వెంకటేశ్వర్లు, స్వీప్ నోడల్ అధికారి యు.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారీగా వైసీపీలోకి చేరికలు..

**-టీడిపి నాయకులు కనపర్తి వంశీ వైసీపీలోకి చేరిక**

**-వంశీ ఆధ్వర్యంలో 100 కుటుంబాలు వైసీపీలో చేరిక**

జగ్గయ్యపేట, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్: మండలంలోని గండ్రాయి గ్రామ వైసీపీ సీనియర్ నాయకులు కనపర్తి శేషగిరిరావు నివాసంలో టిడిపి సీనియర్ నాయకులు కనపర్తి వంశీ టిడిపి పార్టీని వీడి ఉదయభాను సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కనపర్తి వంశీ తో పాటు మాజీ ఎంపిటీసీ గుగులోతు పున్నమ్మ ,సాధనాల కృష్ణబాబు , దమ్మలపాటీ సత్యనారాయణ తో పాటు 100 కుటుంబలు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఉదయభాను ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల వారికి సముచిత స్థానాన్ని కల్పిస్తున్నారని తెలిపారు. గండ్రాయి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. షేర్ మహమ్మద్ పేట నుండి గండ్రాయి వరకు రోడ్డు నిర్మించామని, భవిష్యత్తులో గండ్రాయి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గండ్రాయి గ్రామ ప్రజలు తనను ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గండ్రాయి గ్రామ ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**3324 మందికి నేరుగా వారి ఖాతాలో**

# పెన్షన్ డబ్బులు

**కమిషనర్ హేమ మాలిని**

నందిగామ, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్: పురపాలక సంఘ పరిధిలో ఉన్నటువంటి అన్ని వార్డు సచివాలయల సిబ్బంది ఇంటి వద్దనే సామాజిక పింఛన్లను ఇవ్వడం జరుగుతుంది అని మునిసిపల్ కమిషనర్ కె హేమ మాలిని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వృద్దులు వయో



భారం వలన మంచానికి పరిమితమైన దివ్యాంగులు, వికలాంగులకు, డయాలసిస్ పెన్షన్ దారులు మొత్తము 950 మంది పెన్షన్ దారులకు సచివాలయ సిబ్బంది ద్వారా ఒకటవ తేదిన ఇంటి వద్దకే పించన్లు అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. మిగిలిన 3324 పెన్షన్ దారులకు డి.బి.టి. పద్ధతిన నేరుగా వారి బ్యాంక్ ఖాతాలకు జమ చేయబడును. పించన్లుదారులు సచివాలయం వద్దకు వెళ్ళవద్దని, ఒక వేళ పెన్షన్ అనివార్య కారణాల వలన బ్యాంకు ఖాతా నందు పెన్షన్ డబ్బులు జమ కాబడని యెడల సంబంధిత సచివాలయ సిబ్బంది 2,3 తేదిలలో ఇంటి వద్దకే వచ్చి పించన్లు ఇస్తారని తెలిపారు.

## పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్సీ అరుణ్ ఆహ్వానం

నందిగామ, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో మరోసారి ఘన విజయం దిశగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో జోరుగా పార్టీలో చేరికలు జరుగుతున్నాయని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు. గుడిమెట్ల గ్రామానికి చెందిన ముస్లిం మరియు బీసీ సంఘాల నాయకులు,నందిగామ పట్టణానికి చెందిన కీలక టిడిపి నేతలు వింజమూరి



ఇమ్మానుయేలు, కేశవ, మస్తాన్, ఆరిఫ్, మధుబాబు లు మంగళవారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ జగనన్నకు మరోసారి ప్రజలు పట్టం కట్టనున్నారు. జగనన్న సంక్షేమ, సుపరిపాలనను ప్రజలు కోరుకుంటున్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగును ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. మోసాలకు నిలువెత్తు రూపమైన చంద్రబాబు ను ప్రజలు నమ్మడం లేదు. పెత్తందారీ వ్యవస్థను ప్రజలు కోరుకోవడం లేదు. జన్మభూమి కమిటీల రాజకీయాలను ప్రజలు ఛీ కొట్టారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్‌సిక్స్‌తో పేదల జీవితాల్లో వెలుగులు

**-34వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం**
**-కేశినేని శివనాథ్ సోదరి కేశినేని శ్రీదేవి ముమ్మర ప్రచారం**

విజయవాడ , మేజర్ న్యూస్ : జగన్ రెడ్డి మరో సారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. అయితే జగన్ మాయ మాటలు, కండీషన్స్ తో కూడిన సంక్షేమ పథకాలు అందుకోవటానికి సిద్దంగా లేరు. అసలు ప్రజలు జగన్ మాటలు నమ్మే పరిస్థితిల్లో లేరు..అందరూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి చంద్ర బాబునాయుడు ముఖ్య మంత్రి అయితే సూపర్‌సిక్స్ పథ కాలతో పేదల జీవితాలు వెలు గులు నిండుతాయని విశ్వ సిస్తున్నారని..అదే నిజమని కేశినేని శ్రీదేవి అన్నారు. బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ సోదరి కేశినేని శ్రీదేవి 34 డివిజన్ లోని కేదరేశ్వర పేట ప్రాంతంలో. విస్తృతంగా పర్యటించి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాలు వివరించటంతో పాటు, అధికారంలో రాగానే చంద్రబాబు అందించే సంక్షేమ పథకాలతోపాటు చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు.



ఈ సందర్భంగా కేశినేని శ్రీదేవి మాట్లాడుతూ ఎన్డీయే గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. మహిళల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే ఆడబిడ్డ నిధి, మహిళలకు సంక్షేమ పథకాలు అందజేస్తారని తెలిపార. వైసిపి ప్రవేశ పెట్టిన మ్యానిఫెస్టోలో రైతులు, మహిళలు, ప్రభుత్వ ఉద్యోగులను పూర్తిగా విస్మరించారని ధ్వజ మెత్తారు. ఎన్డీయే కూటమి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్ధి సుజనా చౌదరికి కమలం గుర్తు పై ఓటు వేసి, ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా , జిల్లా మహిళ సంఘం అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి ,తెలుగుదేశం పార్టీ నాయకులు కొట్టేటి హనుమంతరావు, డివిజన్ అధ్యక్షులు అడ్డూరి కొండలరావు ,బిజెపి అధ్యక్షులు రుద్రపాటి వెంకటేష్, శంకర్ సోమిశెట్టి సుబ్బారావు , యూనిట్ ఇన్చార్జులు వీరబాబులతో పాటు బిజెపి, జనసేన, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గన్నవరం వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు..

**-నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్సార్ సీపీలో చేరిన 470 మంది ఎమ్మార్పీఎస్ నేతలు, కార్యకర్తలు**
**-వైఎస్సార్ సీపీలోకి సాదరంగా ఆహ్వానించిన వంశీమోహన్**
**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచేటి మురళీ నేతృత్వంలో చేరికలు**



గన్నవరం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం సిఎం వైఎస్. జగన్ మోహన్ రెడ్డిని మళ్ళీ అధికారంలోకి తీసుకురావడం చారిత్రాత్మక అవసరమని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచేటి మురళీ అధ్వర్యంలో 470 మంది వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి వంశీమోహన్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వంశీమోహన్ మాట్లాడుతూ...భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో దళితుల అభ్యున్నతికి సిఎం వైఎస్. జగన్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని చెప్పారు. రాష్ట్ర ప్రజల మనస్సులను గెలుచుకున్న జగన్ ను టిడిపి ఒంటరిగా ఎదుర్కొనే దమ్ము లేక బిజెపి, జనసేనతో కూటమి కట్టిందన్నారు. అధికారం కోసం టిడిపి కూటమి చెబుతున్న కల్లబొల్లి హామీలను నమ్మి మోసపోవద్దని సూచించారు. మళ్ళీ సిఎం జగన్ ను అధికారంలోకి తీసుకురావడం ద్వారా పేద వర్గాలకు మరింత మేలు జరుగుతుందన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తనతో పాటు మచిలీపట్నం ఎంపి అభ్యర్థి సింహాద్రి డాక్టర్ చంద్రశేఖరరావును అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపిపి అనగాని రవి, ఎంపిటిసి సభ్యులు తిరువీధి రవి, ఫిషరీస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల సురేష్, పార్టీ నాయకులు నిడమర్తి రామారావు, తిరువీధి రంగారావు, కలపాల డేవిడ్, వార్డు సభ్యులు నిడమర్తి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి విజయంతోనే మళ్లీ మంచి రోజులు-కాగిత శిరీష

కృత్తివెన్ను ఏప్రిల్ 30 మేజర్ న్యూస్. కూటమి విజయంతోనే మళ్లీ మంచి రోజులు రాబోతున్నాయని పెడన నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ సతీమణి కాగిత శిరీష అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్నపాండ్రాక పంచాయతీలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటికి వెళుతూ ఉమ్మడి మేనిఫెస్టోను వివరించారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ మహిళలకు న్యాయం జరగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా విజయం సాధించాలన్నారు. మహిళలకు పెద్దపీట వేసే విధంగా ఉమ్మడి మేనిఫెస్టో ఉందని ఆమె పేర్కొన్నారు. పెడన ఎమ్మెల్యే అభ్యర్థిగా కాగిత కృష్ణ ప్రసాద్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని వారి గుర్తు సైకిల్, అలాగే మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరి పోటీ చేస్తున్నారని ఆయన గుర్తు గాజు గ్లాస్ అని తెలిపారు. ప్రతి ఒక్కరూ మీ అమూల్యమైన ఓటును వేసి ఉమ్మడి అభ్యర్థుల విజయానికి తోడ్పాటును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, జనసేన మండల అధ్యక్షుడు పాశం నాగమల్లేశ్వరరావు, బిజెపి నియోజవర్గ కన్వీనర్ పడవల కొండలరావు, తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు విశ్వనాథపల్లి మల్లికార్జునరావు, నాయకులు కూనసాని చిన్న, నాగిడి చెన్నకేశవరావు, మాజీ జెడ్పిటిసి కరుణ జ్యోతి, చేకూరి వెంకట్రావు, నడకూదిటి ఆంజనేయులు, పడమటి నాగేశ్వరరావు, పడవల రామకృష్ణ, వాలిశెట్టి రామ్మూర్తి, యాదమ రెడ్డి కొండ, బొర్రా ఏడుకొండలు,దాసరి ఏడుకొండలు, పడమటి మోహనరావు, పిన్నింటి రాంబాబు, బొడ్డు బాలకృష్ణ, పెద్ద ఎత్తున మహిళలు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పోటెత్తిన జనం మధ్య
# వైసీపీ అభ్యర్ధి వంశీ మోహన్ ప్రచారం

గన్నవరం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్: గన్నవరం నియోజకవర్గం ఉంగుటూరు మండలం లోని గ్రామల్లో వైసీపీ అభ్యర్థి డా.వల్లభనేని వంశీ మోహన్ మండల నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.సీఎం వై యస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పరిపాలన ఈ రాష్ట్రం లో అర్హులైన ప్రతి ఒక్కరికి 99





శాతం అందించగలుగుతున్నామని,వాలంటీర్ వ్యవస్థ వలన కూడా ఈ 58 నెలల కాలం ప్రజలకు సంబందించిన కుటుంబాలకు నేరుగా సేవలు అందించగలిగామని, మరలా 2024 జగన్ మోహన్ రెడ్డి ని సీఎం గా చేసుకోవాలని, వైస్సార్సీపీ గెలుపు కోసం పార్టీ కోసం కృషి చెయ్యాలని సంక్షేమ పథకాలు ఒక్క జగన్ మోహన్ రెడ్డి వల్లే సాధ్యమని న తెలిపారు.మండల నాయకులు మాట్లాడుతూ వాలంటీర్లను ప్రత్యేకంగా అభినందించి, వాలంటీర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్ తోనే అభివృద్ధి సాధ్యం : షేక్ ఆసిఫ్

విజయవాడ పశ్చిమ, మేజర్ న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ద్వారానే అభివృద్ధి సాధ్యమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి జనాబ్ షేక్ ఆసిఫ్ అన్నారు. రైల్వే క్రిస్టియన్ సమాజం ఆధ్వర్యంలో 35వ డివిజన్ కార్పొరేటర్ బలసాని మణెమ్మ



సారధ్యంలో ఆసీస్ విజయాన్ని ఆకాంక్షిస్తూ మంగళ వారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో అనేక మతాలు కులాలు శాంతియుత జీవితాలను కొనసాగిస్తున్నాయన్నారు. మతాల మధ్య, కులాల మధ్య వివాదాలను సృష్టించి రాజకీయ ప్రయోజనాలు పొందే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ కుట్రలు చేస్తుందన్నారు. ఆ క్రమంలోనే ఇక్కడ నుంచి పోటీ చేస్తుందన్నారు. ప్రజల మధ్య చిచ్చుపెట్టే పార్టీలను తరిమికొట్టేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలన్నారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకులు గుబ్బా చంద్రశేఖర్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు అందరూ కలిసికట్టుగా కలిసి రావాలని కోరారు. చర్చి పాస్టర్ తారా ప్రకాష్, ట్రేడ్ యూనియన్ రీజినల్ కోఆర్డినేటర్ నంబూరి ప్రదీప్, 37వ డివిజన్ కార్పొరేటర్ మండే చటర్జీ , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శరత్ బాబు, డివిజన్ అధ్యక్షుడు సంగీత బాబు, డివిజన్ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.



## 14 వ వార్డులో ఎన్డీఏ కూటమి నాయకుల ప్రచారం

నందిగామ, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:ఎన్డీఏ కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య గెలుపుని కాంక్షిస్తూ నందిగామ నెహ్రూ నగర్ 14వ వార్డులో బిజెపి జనసేన తెలుగుదేశం నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా బిజెపి ఎన్టీఆర్ జిల్లా స్పోక్స్ పర్సన్ కేదార్నాథ్ మాట్లాడుతూ ఈ



ఐదు సంవత్సరాల కాలంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలయిందని సంక్షేమ ముసుగేసి ప్రజాధనంతో ప్రజల ఓట్లను డైరెక్ట్ గా కొనుక్కున్నారని తద్వారా రాష్ట్రంలో జరగాల్సిన అభివృద్ధి కుంటూబడి రోడ్లు ఉపాధి వ్యాపారాలు దెబ్బతిని ప్రజల యొక్క స్థితిగతులు భవిష్యత్ తరాలకి అర్థం కాకుండా అయిపోయిందని తెలిపారు ప్రజలను ఉపాధి మార్గాలు చూపించి వారి కాళ్ళ మీద వారు నిలబడేటట్టుగా చేయాలని లేకపోతే భవిష్యత్ తరాల్లో ఆర్థిక వనరుల సౌకర్యాలు మృగ్యం అవుతాయని జీవన పరిస్థితులు ఇబ్బందికర పరిణామాలకు దారి తీస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి 14వ వార్డు ఇంచార్జ్ మునగంటి కామేశ్వరరావు రామాచారి శివ తెలుగుదేశం నాయకులు సత్యవతి ,14 వార్డ్ నెంబర్ సీనియర్ టిడిపి నాయకులు కొండూరి వెంకటరావు ,అమ్మినేని జ్వాలా ప్రసాద్ లేళ్ళ లక్ష్మీనారాయణ జనసేన నాయకులు కలకట్ల సారథి నాగబాబు రాజేష్ పవన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీలో కొల్లు రవీంద్ర

మచిలీపట్నం, మేజర్న్యూస్ : మచిలీపట్నం 36వ డివిజన్లో ఎన్నికల



ప్రచారంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాల్లో పాల్గొన్న తెదేపా జనసేన బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర.

## ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అబ్దుల్ మతీన్

మచిలీపట్నం, మేజర్న్యూస్ : మచిలీపట్నం ఇండియా కూటమి సిపిఐ సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అబ్దుల్ మతీన్ స్థానిక గడ్డి బజార్ ఇనుగుదురుపేట తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ మతీన్ మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం



ఎక్కువైపోయిందని 30 లక్షల ఉద్యోగాలు రాహుల్ గాంధీ తొలి సంతకంతో భర్తీ చేస్తారని అన్నారు. వంటగ్యాస్ ధర 500 కు వస్తుందని మహిళలకు సంవత్సరానికి లక్ష రూపాయలు అకౌంట్ లో జమ చేస్తారని అన్నారు. ఇల్లు కట్టుకునే వారికి ఐదు లక్షల ఆర్థిక సహాయం అందజేస్తారని, ప్రత్యేక హోదా పోలవరం పూర్తి అమరావతి నిర్మాణం ఏ కార్యక్రమం చేయాలన్నా అది జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బూర సుబ్రహ్మణ్యం, కొడాలి శర్మ, సిహెచ్ రాజేష్, సిపిఐ నేతలు లింగం ఫిలిప్, మోదుమూడి రామారావు, కాంగ్రెస్ నేతలు నలబోలు కుమారి, పేరిశెట్టి నాగరాజు, నూరుద్దీన్, మహమ్మద్ ఆరిఫ్, డాక్టర్ గౌస్ మొహిద్దీన్, సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# అర్థం,పర్థం లేని ఆరోపణలు చేస్తున్న గద్దె రామ్మోహన్

### వైసిపి అభ్యర్థి దేవినేని అవినాష్

విజయవాడ తూర్పు,మేజర్న్యూస్:తూర్పు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి దేవినేని అవినాష్,ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ 18వ డివిజన్ పాత ఆంజనేయ స్వామి గుడి ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రతి గడపకు వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈసందర్భంగా అవినాష్ మాట్లాజుతూ ఈ డివిజన్ లో ఐదు సార్లు ప్రతి గడపకు వెళ్ళటం జరిగింది అన్నారు.ప్రజల ముందుకు వెళ్తుంటే సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. నియోజక



వర్గంలో జరిగిన ప్రతి పని జగన్ హయంలో చేసిందేనని తెలిపారు.పార్కులు,రోడ్లు,కమ్యూనిటీ హాల్స్,కొండ ప్రాంతాల్లో మెట్లు,డ్రెయిన్లు,లైట్లు,సబ్ స్టేషన్లు, రీటైనింగ్ వాల్ నిర్మాణం చేశామన్నారు. అర్థం లేని ఆరోపణలు తో గద్దె రామ్మోహన్ ప్రజల



ముందుకు వస్తున్నారని అవినాష్ ఆరోపించారు. రెండు వేల కోట్ల అభివృద్ధి పనులు చేశామని చెప్పే గద్దె రామ్మోహన్ ఆ పనులు ఎక్కడ ఉన్నాయో మాకు చూపించండి అని డిమాండ్ చేశారు.మేము చేసిన అభివృద్ధి చూపిస్తాం, మీరు చేసింది చూపించటానికి సిద్ధంగా ఉన్నారా అని సవాల్ చేశారు. ప్రజలు ఛీ కొట్టి పంపిస్తుంటే గద్దె కి ఏమి చేయాలో అర్థం కావటం లేదన్నారు.వయస్సు పెరుగుతున్న బుద్ధి లేకుండా మాట్లడు తున్నారన్నారు.ఇళ్ళ పట్టాలు పేరుతో మోసం చేసిన చరిత్ర గద్దెకు ఉందన్నారు.ఆయనను ఓడించేందుకు ప్రజలు ఎంతో ఆతృతగా ఉన్నారన్నారు.పది సంవత్సరాలపాటు ఎంఎల్ఏ గా ఉండి యెందుకు అభివృద్ధి పనులు చేయాలకపోయారో చెప్పాలన్నారు. తాను ఇంచార్జి గా ఉన్న సమయంలోనే కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేసిన తనను ప్రజలు ఆశీర్వదించండి అని కోరారు.మీలో ఒక్కడిగా మీ బిడ్డగా అన్ని సందర్భాల్లో మీకు



అండగా నిలిచాను,ఒక్కసారి నాకు అవకాశం ఇస్తే మీకు మరింత సేవ చేసుకునే అదృష్టం లభిస్తుందన్నారు.

# అభివృద్ధిని కాక్షించే నాయకుడు 'గద్దె'

### 19వ డివిజన్ ప్రచారంలో గద్దె రాజేష్, గద్దె క్రాంతి

విజయవాడ తూర్పు , మేజర్ న్యూస్ : గత తెలుగుదేశం ప్రభుత్వంలో అంకితభావంతో పనిచేసి అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన వ్యక్తి గద్దె రామమోహన్ అని యువ నాయకులు గద్దె రాజేష్ అన్నారు.మంగళవారం 19వ డివిజన్ లబ్బీపేట, పున్నమితోట ఆంజనేయ స్వామి గుడి వద్ద నుంచి గద్దె రామమోహన్, కేశినేని చిన్నిలను గెలిపించాలని కోరుతూ గద్దె రాజేష్, గద్దె క్రాంతి కుమారులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరిని కలిసి గతంలో ఈ డివిజన్ లో చేసిన అభివృద్ధి వివరిస్తూ, సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చూస్తూ ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా గద్దె రాజేష్ మాట్లాడుతూ మరోసారి ఎమ్మెల్యేగా గద్దె రామమోహన్ ను గెలిపిస్తే ప్రజల రుణం తీర్చుకుంటారని అన్నారు. చదువుకుని ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్న యువత ఆలోచించి గద్దె రామమోహన్ కు ఓట్లు వేయాలన్నారు. గతంలో గద్దె రామమోహన్ అస్థవ్యస్థంగా ఉన్న పోలీసు క్వార్టర్స్ లో అభివృద్ధి పనుల చేసి రూపురేఖలు మార్చారన్నారు. డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు వెటరినరీ హాస్పటల్ నుంచి పివిపి మాల్ వరకు భూగర్భ డ్రైనేజీ పనుల చేయించారన్నారు. వీటితో పాటు ఈ డివిజన్లో పైడియ్య వీధి రోడ్, జార్జిపేట అప్పారావు రోడ్, దోభిఘాట్లు, లబ్బీపేట ఎస్.వి.ఎస్ గుడి రోడ్డులతో పాటు అనేక అంతర్గత రోడ్లు, సిసి డ్రైయిన్లు, మంచినీటి పైపులైను పనులు చేశారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని, గద్దె రామమోహన్ను మంచి మెజార్టీతో గెలిపించుకుని డివిజన్ లోని పెండింగ్ సమస్యలన్నీ



పరిష్కరించుకోవచ్చన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించేందుకు రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి గద్దె రామమోహన్, కేశినేని శివనాథను గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు భాగం సాయిప్రసాద్, ఎస్. ఫిరోజ్, వటాల హరిప్రసాద్, దున్నా ఏసురత్నం, దేవరాజుగట్టు కోటి, ఎస్.కె.కలాం, చిన్న మహి, యుగంధర్, ధూపాటి శాంతకుమారి, వల్లభదాసు శాయమ్మ, కామక్షి తదితరులు పాల్గొన్నారు.

# అరాచక పాలనకు చరమగీతం పాడదాం

### తెలుగుదేశం శ్రేణులు విస్తృత ప్రచారం

కంచికచర్ల ఏప్రిల్ 30 మేజర్ న్యూస్: అరాచక పాలనకు చరమగీతం పడాలని తెలుగుదేశం శ్రేణులు కంచికచర్ల లో విస్తృత ప్రచారం చేశారు .మంగళవారం స్థానిక పెద్ద బజార్లో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా దేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఒక ఛాన్స్ పేరుతో అందనం ఎక్కి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన ముఖ్యమంత్రిని సాగనంపాలని పిలుపునిచ్చారు ఈ ప్రభుత్వం విధానం దోచుకో దాచుకో అనే విధంగా సాగిందని ఇటువంటి ప్రభుత్వం మనకు అవసరం లేదని వ్యాఖ్యానించారు ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులైన తంగిరాల సౌమ్య కేశినేని శివనాద్ లకు ఓటేసి గెలిపించాలని కోరారు సూపర్ సిక్స్ మేనిఫెస్టో ప్రతి ఒక్కరికి ఉపయోగకరంగా ఉంటుందని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు



కోరారు తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ శ్రేణులు స్థానిక పెద్ద బజార్ లోని రెండవ ఏడవ వార్డులలో హనుమాన్ పేట విజయ రాణి కాన్వెంట్



ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో గుర్రం రామకృష్ణ వేమా కిషోర్ పట్టణ దేశం పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు గుత్తారత్నం తాడపనేని లక్ష్మణరావు కోపూరు ఫణి మాజీ వైస్ ఎంపీపీ అల్లడి కోటేశ్వరరావు చలవాది నాగేశ్వరావు తోటకూర దుర్గా నల్ల నాగుల అరుణ బాణావతి త్రివేణి నంబూరు దుర్గారావు కొటార్ దేవేంద్ర షేక్ జానీ భాష జనసేన నాయకులు తోట ఓంకార్ నాయిని సతీష్ వార్డు సభ్యులు గుత్తా ఓంకార్ గూడవల్లి గణేష్ షేక్ బాజీ జానీ శేషం కనకరత్నం కె శరత్ బర్రె శంకర్రావు బర్రె వాసు ఇతర తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోత పుట్టిస్తున్న వైసిపి ప్రచారం

## ప్రచారంలో ఉత్సాహంగా ఉపసర్పంచ్ వేమ సురేష్ బాబు

కంచికచర్ల ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం వైఎస్ఆర్సిపి ప్రచారం స్థానిక గొట్టముక్కల రోడ్డు నుండి ప్రారంభించారు. పట్టణ వైసీపీ అధ్యక్షుడు, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు ఆధ్వర్యంలో ప్రచారం మోత పుట్టింది పార్టీ కార్యకర్తలు మహిళలతో



ఉత్సాహంగా ప్రచారాన్ని నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు ను విజయవాడ పార్లమెంటు అభ్యర్థి అయిన కేసినేని నానిని గెలిపించాలని ఓటర్లను కోరారు. సౌమ్యుడు మంచివాడు ప్రతి ఒక్కరిని కలుపుకుపోయే గుణం కలిగిన మొండితోకను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రార్థించారు. తెలుగుదేశం పార్టీ మోసపూరిత వాగ్దానాలు నమ్మొద్దని అన్నారు ప్రచారం గొట్టుముక్కల రోడ్డు, బాబాయ్ హొటల్ సందు, పశువుల ఆస్పటల్ రోడ్డు, చాపా వారి బజార్ల నుండి విజయ రాణి కాన్వెంట్ వరకు 13,14,15 వార్డులలో ముందుకు సాగింది. ప్రచారంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం.

## 60వ డివిజన్‌లో

# మల్లాది విష్ణు,వెలంపల్లి రాఘవ ప్రచారం

విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ :వైఎస్ఆర్సిపి సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు,అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఎమ్మెల్యే మల్లాది విష్ణు,వెలంపల్లి సోదరుడు వెలంపల్లి రాఘవ,తదితర కుటుంబ సభ్యులు 60వ డివిజన్ ఇంచార్జ్ బేవర నారాయణ తో కలిసి స్థానిక వాంబే కాలనీ తదితర




ప్రాంతాలలో పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి వెలంపల్లి శ్రీనివాసరావు,కేశినేని నాని ని ఆదరించి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.జగనన్న నిలబెట్టిన మన అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావుని, కేశినేని నాని నియోజకవర్గ ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో 60వ డివిజన్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు వెలంపల్లి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటోరైటప్: 30ఎంటిఎం10

# యార్లగడ్డ , బోడె ప్రసాద్ ప్రచారం

మచిలీపట్నం, మేజర్న్యూస్ : మంగళవారం ప్రచారంలో భాగంగా గన్నవరం నియోజకవర్గం లో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి యార్లగడ్డ వెంకటరావు,పెనమలూరు నియోజకవర్గం కలువపాముల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి బోడె ప్రసాద్ లతో ప్రచారంలో కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ పాల్గొన్నారు. కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, కృష్ణాజిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు వేముల శివాజీ, కృష్ణాజిల్లా తెలుగు రైతు సోషల్ మీడియా కోఆర్డినేటర్ పామర్తి లక్ష్మణ్, గోపు నరేష్, చిటికనేటి శివ నాగబాబు మర్యాదపూర్వకంగా కలిసారు.



# పేద మధ్య తరగతి ప్రజల సొంతింటి కల జగనన్న నిజం చేశారు

ఫోటోరైటప్: 30ఎంటిఎం1,2

## పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)

మచిలీపట్నం నియోజకవర్గంలో రికార్డ్ స్థాయిలో 23,377 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ

మచిలీపట్నం, మేజర్న్యూస్ : అక్కచెల్లెమ్మల సొంతింటి కల జగనన్న పాలనలో సాకారం అయ్యిందని, రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల మంది అర్హులైన ప్రజలకు, మచిలీపట్నం నియోజవర్గంలో



23,377 మంది లబ్ధిదారులకు సొంతింటి కలను గొప్ప లక్ష్యం నిబద్ధతతో జగనన్న ప్రభుత్వం నెరవేర్చిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) వివరించారు. మంగళవారం మచిలీపట్నం మండల పరిధిలోని మేకావానిపాలెం గ్రామ పంచాయతీ శివారు ప్రాంతమైన నవీన్ మిట్టల్ కాలనీని విస్తృతంగా పర్యటించారు. మండు వేసవికాలంలో వీధి వీధినా తిరుగుతూ జగనన్న ప్రభుత్వం అందించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గూర్చి అందరికి వివరించారు. ఈ సందర్భంగా పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) నవీన్ మిట్టల్ కాలనీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో అద్దె ఇంట్లో నానా అగచాట్లు పడిన వారికి మాత్రమే స్థలం విలువ బాగా తెలుస్తుందని అన్నారు. కుటుంబ సభ్యులు ఎవరైనా కాలం చేస్తే, వారి భౌతికకాయాన్ని అద్దె ఇంట్లో ఉంచడానికి కూడా అనుమతించని మూఢాచారం మన సమాజంలో ఇప్పటికీ ఉందన్నారు. గృహ యజమాని విధించే కఠినమైన షరతులకు తలవొగ్గి అద్దెకున్న వారి అవమాన జీవితం అనుభవించిన వారికే తెలుస్తుందన్నారు. తమవారి పార్థివ దేహాన్ని ఎక్కడ ఉంచాలో తెలియక బంధువుల కడసారి చూపుకోసం రోడ్డు పక్కన ఉంచిన దయనీయమైన పరిస్థితుల్లో వారు పడిన మానసిక వేదన మాటల్లో వర్ణించలేనిదని, గజం స్థలం లేనివారి కనులకు సెంటు లేదా సెంటున్నర స్థలం విలువ ఎంతో గొప్పగా కనబడుతుందన్నారు. మచిలీపట్నం నియోజక వర్గంలో రూరల్ అర్బన్ తో కలిపి మొత్తం అర్హులైన పేద, మధ్య తరగతి ప్రజలైన 23,377 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ జగనన్న ప్రభుత్వం చేసిందన్నారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో 18,250 మంది పట్టణ ప్రజలకు, మచిలీపట్నం మండలంలో 34 గ్రామ పంచాయతీ పరిధిలో 5,127 మంది గ్రామీణ ప్రజలకు ఇంటి స్థలాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, మాజీ మంత్రి మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని లకు మాత్రమే దక్కుతుంద న్నారు. అంతేకాకుండా, ప్రజలు ఇల్లు కట్టుకోవడానికి తిరిగి చెల్లించనవసరం లేని రూ. 1.80 లక్షల ఆర్థిక సహాయం అంద చేయడం సామాన్య విషయం కాదన్నారు.




మచిలీపట్నంకు సమీపంగా ఈ లేఔట్లను ఏర్పరచడంలో ఒక మంచి ఉద్దేశం ఉందని ఆయన చెబుతూ టౌన్ లో చిన్న ఉద్యోగాలు, ఉపాధి పనులు చేసుకునే వారికి సమీపంగా ఉండేలాగన కరగ్రహారంలో ఎకరం 39 లక్షల వ్యయంతో 319 ఎకరాల భూమి ప్రభుత్వం కొనుగోలు చేసి చక్కని లేఔట్లు రూపొందించి, ప్రజలకు సౌకర్యవంతమైన నివేశన స్థలాలుగా అభివృద్ధి చేసి ఇచ్చారన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో రూరల్ నాయకులు వాలిశెట్టి రవి శంకర్ , మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట సత్యనారాయణ, వైసీపీ నాయకులు మేకా నాని, పలు గ్రామాల సర్పంచ్ లు, పలు డివిజన్ల కార్పొరేటర్లు, వార్డు ఇంచార్జిలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

---

# అభివృద్ధి సంక్షేమానికై చంద్రబాబును అధికారంలోకి రప్పిద్దాం

## -30వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం

## -ప్రచారంలో కేశినేని జానకి లక్ష్మీ, బొండా సుజాత

విజయవాడ , మేజర్ న్యూస్ : వైసీపీ ఐదేళ్ల అరాచక పాలనలో అభివృద్ధి సంక్షేమంతో పాటు మహిళలకు రక్షణ లేకుండా పోయింది. మహిళలపై దాడులు పెరిగిపోయాయి., ఆంధ్ర రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు చక్కబడాలంటే...చంద్రబాబు అధికారంలో రావాలి. అప్పుడే గాడి తప్పిన ఆంధ్రప్రదేశ్ గాడిలో పడుతుంది. మహిళలకు భద్రత కల్పించటంతోపాటు.. ఆర్థికంగా మహిళలు బలోపేతం అయ్యేందుకు చంద్రబాబు కృషి చేస్తారనే నమ్మకంతో రాష్ట్రంలోని ప్రతి మహిళ చంద్రబాబును మళ్లీ అధికారంలోకి రప్పిద్దామని కంకణం కట్టుకున్నారని కేశినేని జానకీ లక్ష్మీ అన్నారు. సెంట్రల్ నియోజక వర్గం 30 వ డివిజన్ దేవినగర్ లో ఎన్డీయే అభ్యర్థులైన టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ వారి సతీమణులు కేశినేని జానకి లక్ష్మీ, బొండా సుజాత కలిసి మంగళవారం ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే కెపి టవర్స్ లోటాస్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశినేని జానకి మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి రాగానే మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టేం దుకు, నేరాల నియం త్రణకు ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేస్తారని తెలిపారు. అలాగే నిరుద్యోగ యువత కోసం 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నారని తెలియజేశారు.యువతను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని, ఉద్యోగాలు లేక చదువుకున్న యువత ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నవరత్నాలు అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన. జగన్మోహన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఓటుతో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఎన్డీయే కూటమి అభ్యర్థుల్ని గెలిపించాలని కోరారు. మే నెల 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో ఎన్డీయే



అభ్యర్థులైన కేశినేని శివనాథ్, బొండా ఉమాను సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు, డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ చౌదరి సూర్యనారాయణ, డివిజన్ పార్టీ ఇన్ చార్జ్ గొట్టుముక్కల శేషంరాజు, డివిజన్ పార్టీ సెక్రటరీ లక్కంరాజు శ్రీనివాసరాజు, బూత్ ఇన్ చార్జ్ గరిమెళ్ల నాగమణి, బూత్ కన్వీనర్ వెలగపూడి శ్రీను, బిజెపి డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ వీరబాబు, బిజెపి నాయకులు సతీష్, జనసేన నాయకులు సాయిలతో పాటు బిజెపి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# టిడిపి తీర్థం పుచ్చుకున్న బీసీ కాలనీ వాసులు

నందిగామ, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ :ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థిని శ్రీమతి తంగిరాల సౌమ్య ఇంటింటి ప్రచారం స్పీడు పెంచారు. ఈ నేపథ్యంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు బండారు వాసు, గుంజి శ్రీను , మనబోతుల శ్రీరామ్ నేతృత్వంలో సుమారు 40 కుటుంబాలకు పైగా వైసీపీ వీడి సైకిల్ ఎక్కారు.కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య స్థానిక నేతల సమక్షంలో పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఇలా నియోకవర్గంలోని పలు గ్రామాలలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు జోరందుకున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టీడీపీలోకి చేరికల జోరు మరింత పెరిగే అవకాశం ఉంది. వైసీపీకి ఆయువుపట్టుగా ఉంటాయనుకున్న పలు గ్రామాలలో ప్రస్తుతం టీడీపీలోకి చేరికలు పెరిగాయి. ఇక టీడీపీకి మంచి మెజార్టీ వచ్చే పలు గ్రామాలలో వైసీపీ నాయకులు చేసే ప్రయత్నాలు ఫలించకపోగా బెడిసికొడుతున్నట్లు తెలుస్తుంది. ఆయా గ్రామాలలో వైసీపీ నేతల తీరుతో వచ్చే కొద్ది ఓట్లకు కూడా గడ్డు పరిస్థితి నెలకొందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బలంగా కనిపించాల్సిన వైసీపీ శిబిరం రోజురోజుకూ నీరసపడి పోతూ వైసీపీ నేతల్లో ఉత్సాహం తగ్గిపోతోందని గ్రామస్థాయి నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో వైసీపీలో ఉండే కంటే గుర్తింపు ఉండే టీడీపీలో చేరడం మేలని గ్రామ, వార్డు నేతలు తంగిరాల కు మద్దతు ప్రకటించి సైకిల్ ఎక్కుతున్నారు.



# ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చేసే పనులను ప్రజలు చీదరించుకుంటున్నారు

## వైసిపి అభ్యర్థి దేవినేని అవినాష్

విజయవాడ తూర్పు,మేజర్ న్యూస్: తూర్పు నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చేసే పనులను చీదరించుకుంటున్నారని నియోజకవర్గ వైసిపి అభ్యర్థి దేవినేని అవినాష్ తెలిపారు.. వైసిపి హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేక నిత్యం నిరాధార ఆరోపణలతో ప్రజల ముందుకు వస్తున్నాడని చెప్పారు..



నియోజకవర్గంలో రోడ్లు డ్రైన్లు పార్కులు కమ్యూనిటీ హాల్స్ రిటైనింగ్ వాల్ నిర్మించింది తామే అని ధైర్యంగా చెప్పగలమని అన్నారు. నియోజకవర్గ ప్రజలు గద్దె రామ్మోహన్ కు ఈసారి ఎన్నికల్లో బాయ్ బాయ్ చెప్పడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

లికృష్ణలంక 21వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ పుప్పల కుమారి తో కలిసి ఆర్చ్ రోడ్డు నుంచి ప్రారంభమై తూర్పు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి దేవినేని అవినాష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారులి.. ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలకు వివరించామని చెప్పారు.. ప్రజలు తమకు జరిగిన లబ్ధిని దృష్టిలో ఉంచుకొని వైసీపీని ఆశీర్వదించాలని కోరారు.. టిడిపి నేతలకు కృష్ణలంక ప్రాంతం అంటే చిన్న చూపు ఉండేదని కానీ వైసీపీ హయాంలో స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కారం చేసి రిటైనింగ్ వాల్ నిర్మించిన ఘనత వైసిపి ప్రభుత్వంది అని చెప్పారు.. ప్రజల వద్దకు వెళుతుంటే రోడ్లు, డ్రైన్లు, లైట్లు, కొండ ప్రాంతంలో మెట్లు, పార్కుల అభివృద్ధి, కమిటీ హాల్స్ నిర్మాణం, రిటైనింగ్ వాల్ నిర్మించారని ప్రజలు సంతోషంగా చెప్పడం తమకు ఆనందం కలిగిస్తుంది అన్నారు.. కృష్ణలంక ఏపీ ఎస్ ఆర్ ఎమ్ స్కూల్లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు ఇండోర్ స్టేడియం నిర్మాణం చేశామని ఆయన చెప్పారు.. కరకట్ట ప్రాంతంలో పైప్ లైన్ ఏర్పాటు చేసి మంచినీటి కష్టాలు తీర్చింది వైసిపి హయాంలోనని గుర్తు చేశారు.. డివిజన్లో 90 కోట్ల సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్ దని కొనియాడారు.. ఇన్ని మంచి కార్యక్రమాలు చేసాము కాబట్టి దమ్ముగా ధైర్యంగా ప్రజల వద్దకు వెళ్తున్నామని టిడిపి నేతలు ఏమి చేశారో చెప్పుకోలేక దాక్కుని తిరుగుతున్నారని దుయ్యబట్టారు.. టిడిపి నేతలు ఇచ్చిన మేనిఫెస్టోలో ఏ ఒక్క హామీని అమలు చేయలేకపోయారని అన్నారు.. ఫీడర్ రోడ్డు మూసివేస్తున్నారని గద్దె రామ్మోహన్ కి సమాచారం అందిస్తే గతంలో స్థానిక ప్రజలను అవమానించిన చరిత్ర అతనిది అని చెప్పారు.. మూడవ డివిజన్లో రోడ్ల మరమ్మత్తుల పనులు జరుగుతుంటే వాటిని అడ్డుకున్న వ్యక్తి గద్దె అనురాధ అని చెప్పారు.. అభివృద్ధి జరగడం లేదంటారు జరుగుతున్న పనులను ఆపేది వాళ్లే అని విమర్శించారు.. ప్రజలపై ఎందుకు కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఆయన ప్రశ్నించారు..ఏం మొహం పెట్టుకొని ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడుగుతారని మీరు అభివృద్ధి పనులు ఆపిన ప్రదేశంలో మీరు తిరగగలరని నిలదీశారు.. 674 కోట్లతో అభివృద్ధి పనులు చేసిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని మీరు చెబుతున్న 2000 కోట్ల అభివృద్ధి పనులకు సంబంధించి ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు.. డొల్ల కబుర్లు చెప్పడం ఇప్పటికైనా గద్దె రామ్మోహన్ ఆపాలని కోరారు.. 2000 కోట్ల అభివృద్ధి పనులు ఎక్కడ ఉన్నాయో కనబడవు ఆ



డబ్బులు ఏమైపోయాయి కూడా తెలియదు అన్నట్లు గద్దె రామ్మోహన్ వ్యవహరిస్తున్నాడని చెప్పారు.. గద్దె రామ్మోహన్ కు బాయ్ బాయ్ చెప్పేందుకు తూర్పు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ఇంచార్జ మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుప్పాల కుమారి,డివిజన్ అధ్యక్షులు టి.పి రెడ్డి ,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాతకు ఎల్లప్పుడూ అండగా టీడీపీ-యార్లగడ్డ

గన్నవరం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:అన్నదాతకు ఎల్లప్పుడూ టిడిపి నే అండగా ఉంటుందని గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. యార్లగడ్డ వెంకట్రావు మంగళవారం ఉదయం గన్నవరం మండలంంలోని కొండపావులూరు, గోపవరపుగూడెం తదితర గ్రామాల్లో అదేవిధంగా సాయంత్రం సురంపల్లి ముస్తాబాదు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు యార్లగడ్డకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటించిన యార్లగడ్డ టీడీపీ ఎన్నికలమ్యానిఫెస్టో ని ప్రజలకు తెలియచేసారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు చేయబోయే సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా వెంకట్రావ్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు పూర్తిస్థాయిలో మేలు జరిగిందని తదుపరి వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు పట్టించుకున్న నాధుడేలేడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనే పరిస్థితిలో ప్రభుత్వం లేదని విమర్శించారు. టిడిపి ప్రభుత్వం లో ఉన్నప్పుడు రైతులకు మద్దతు ధర లభించిందని నేడు పంటలు అమ్ముకునే పరిస్థితే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో రైతులకు పూర్తిగా అన్యాయం జరిగిందని మరో నెల రోజుల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు అధైర్య పడవద్దని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతాంగ సమస్యలపై దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ ప్రకటించిన మ్యానిఫెస్టో ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతుందన్నారు. వచ్చే నెల 13న జరుగనున్న ఎన్నికల్లో బందరు పార్లమెంటుకు బాలసౌరికి గాజు గ్లాస్ గుర్తుపైనా, గన్నవరం అసెంబ్లీకి తనకు సైకిల్ గుర్తుపైనా ఓట్లు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జస్థి వెంకటేశ్వరావు, పొట్లూరి బసవరావు, జూపల్లి సురేష్, మూడవ లక్ష్మి, చీమలదండు శివరామకృష్ణ, మండవ అన్వేష్, లావు వంశీ కృష్ణ, షేక్ అభ్యులాజ్, బొర్రా సాయిరాం, బడుగు గోపి, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ కి మూడు రాజధానుల అంశమే శరాఘాతం కాబోతుంది

సోషల్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మాదిగాని గురునాధం

విజయవాడ , మేజర్ న్యూస్ : నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఆశించిన వికేంద్రీకరణ ఫలాలు దళిత, బడుగు, బలహీన వర్గాల కు అందుతాయని నమ్మి జగన్ ప్రకటించిన మూడు రాజధానులకు



కట్టుబడి ఉద్యమం చేశామని, అయితే జగన్ వికేంద్రీకరణ మేము ఆశించిన వికేంద్రీకరణకు పొంతన లేకుండా వుండటంతో మోసపోయామని గుర్తించే సరికి నాలుగు ఏళ్లు గడిచిపోయాయని సోషల్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మాదిగాని గురునాధం అన్నారు. గురునానక్ కాలనీ విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం జగన్ మూడు రాజధానుల ఆలోచన వెనక దాగిన కుట్ర కోణంపై మాదిగాని గురునాధం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో వైసిపి పాలనలో ఎస్సీ, ఎస్టీ, బిసిలు తీవ్రంగా నష్టపోయారు. తమకు కావాల్సిన సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిన మోసగాడు జగన్ అని విమర్శించారు. జగన్ మోసాలను ప్రజలు ఇన్ని రోజులకి గుర్తించారని..ఇక ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని ఇంటికి పంపించే వరకు తాము నిద్రపోయేది లేదన్నారు. జగన్ గద్దె దింపటమే లక్ష్యంగా పోరాటం, ఉద్యమం కొనసాగిస్తానని ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో మూడు రాజధానుల అంశమే జగన్ కు శరాఘాతం కాబోతుందన్నారు. ఎన్డీయే కూటమి విజయఢంకా మోగించబోతుందన్నారు. టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థిగా పోటీచేస్తున్న కేశినేని శివనాథ్ (చిన్ని) లక్షల ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నారని తెలిపారు. అలాగే మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించబోతున్నామన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ సంకె విశ్వనాథం, కామా దేవరాజు, అబిద్ హుస్సేన్, ఎన్,నరసింహా చౌదరి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ని వినియోగించుకోవాలి

నందిగామ, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:రిటర్నింగ్ అధికారి 83 నందిగామ అసెంబ్లీ నియోజకవర్గం మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి నందిగామ ఏ రవీంద్ర రావు ఆధ్వర్యంలో మంగళవారం స్లీప్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందిగామ జగ్గయ్యపేట,మైలవరం నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ నరిందర్ సింగ్




బాలి ఐఏఎస్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారి 83-నందిగామ మరియు రెవిన్యూ డివిజనల్ వారి కార్యాలయం, నందిగామ నుంచి గాంధీ సెంటర్లో ఏర్పాటు చేసిన సభ వరకు ర్యాలీ నిర్వహించడమైనది. అనంతరం ఈ కార్యక్రమాన్ని 83-ఆర్వో మరియు ఆర్డీవో గారు ప్రారంభించి కొత్తగా నమోదైన ఓటర్లు వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకునే విధముగా సందేశాన్ని ఇచ్చి ఉన్నారు. జిజ్ఞాస టీం ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న కార్యక్రమాని డాన్స్ పెర్ఫార్మెన్స్ ద్వారా తెలియపరిచారు. తదుపరి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథైన జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి ఐఏఎస్ కొత్తగా నమోదైన ఓటర్లు వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని మరియు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నిర్భయంగా వినియోగించుకోవాలని, అందరూ ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలని తెలిపియున్నారు. కొత్తగా నమోదైన ఓటర్లకు వారి యొక్క ఓటు గుర్తింపు కార్డును అందజేశారు.ఈ కార్యక్రమానికి నందిగామ ఎసిపి స్రవంతి రాయ్, నందిగామ తాసిల్దార్ సరస్వతి ,మున్సిపల్ కమిషన్ నందిగామ హేమమాలిని, మరియు కాలేజీ విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు

మచిలీపట్నం, మేజర్న్యూస్ : చట్ట వ్యతిరేకమైన లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపడతామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ జి. గీతాబాయి హెచ్చరించారు. నేడు జిల్లాలోని టాప్ స్టార్ హాస్పిటల్, కానూరు, శృతి హాస్పిటల్, పామర్రు, సిలికాన్ ఆంధ్ర హాస్పిటల్, కూచిపూడి ఆసుపత్రులను ఆకస్మికంగా సందర్శించి వైద్యశాల నిర్వహణ, అల్ట్రా సౌండ్ పరీక్షా కేంద్రాలను పరిశీలించి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భధారణ పూర్వ మరియు గర్భస్థ పిండ ప్రక్రియ లింగ ఎంపిక నిషేధ చట్టం 1994 ప్రకారం జన్యు సంబంధ సలహా కేంద్రాలు, ప్రయోగశాలలు, అల్ట్రాసౌండ్ పరీక్షా కేంద్రాలు, ఇమేజింగ్ కేంద్రాలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మరియు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి తిరిగి రెన్యువల్ చేయించవలెనని తెలియజేశారు. ఆయా కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందికి తగిన అర్హతలు ఉండాలని, తగిన ప్రమాణాలు కలిగిన పరికరాలు, పక్కాగా రికార్డులు నిర్వహణ ఉండాలని సూచించారు. ప్రైవేటు ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్లు, లాబ్లను పరీక్షించి వాటి అనుమతులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర



కమిషనర్ ఆదేశాల మేరకు వైద్యశాలలు, నర్సింగ్ హోములలో ఫైర్ సేఫ్టీ కి సంబంధించిన పరికరాలు ఏ విధంగా పనిచేస్తున్నాయి అనేది పరిశీలించారు. ముఖ్యంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం ఫైర్ ఎన్ఓసి అనేది తప్పనిసరి డాక్యుమెంట్ అని ప్రతి వైద్యశాలలో అది అందుబాటులో ఉండాలని, ఈ ఫైర్ సేఫ్టీ పై సిబ్బందికి ఏదైనా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన కనీస జాగ్రత్తలపై అవగాహన ఉండవలెనని తెలియజేశారు. జిల్లాలో ఎక్కడైనా తగిన అనుమతులు లేకుండా వైద్యశాలలు, నర్సింగ్ హోమ్ లు, లాబరేటరీలు, పరీక్షా కేంద్రాలు గుర్తించినట్లయితే వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

# గద్దె ను చిదరించుకుంటున్న తూర్పు ప్రజలు..

**-రూ. 60కోట్ల తో సంక్షేమం,రు .10 కోట్లతో అభివృద్ధి పనులు చేశాం...**

**-21 వ డివిజన్ లో అడుగు అడుగునా అవినాష్ కు హారతులు పట్టిన మహిళలు....**

విజయవాడ కృష్ణలంక ,మేజర్ న్యూస్:విజయవాడ తూర్పు నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చేసే పనులను చీదరించుకుంటున్నారని తూర్పు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ తెలిపారు.. వైసిపి హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేక నిత్యం నిరాధార ఆరోపణలతో ప్రజల ముందుకు వస్తున్నాడని చెప్పారు.. నియోజకవర్గంలో రోడ్లు డ్రైన్లు పార్కులు కమ్యూనిటీ హాల్స్ రిటైనింగ్ వాల్ నిర్మించింది తామే అని ధైర్యంగా చెప్పగలమని అన్నారు. నియోజకవర్గ ప్రజలు గద్దె రామ్మోహన్ కు ఈసారి ఎన్నికల్లో బాయ్ బాయ్ చెప్పడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు..కృష్ణలంక 21వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ పుప్పల కుమారి తో కలిసి ఆర్చ్ రోడ్డు నుంచి ప్రారంభమై తూర్పు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి దేవినేని అవినాష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలకు వివరించామని చెప్పారు.. ప్రజలు తమకు జరిగిన లబ్ధిని దృష్టిలో ఉంచుకొని వైసీపీని ఆశీర్వదించాలని కోరారు.. టిడిపి నేతలకు కృష్ణలంక ప్రాంతం అంటే చిన్న చూపు ఉండేదని కానీ వైసీపీ హయాంలో స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కారం చేసి రిటైనింగ్ వాల్ నిర్మించిన ఘనత వైసిపి ప్రభుత్వంది అని చెప్పారు.. ప్రజల వద్దకు వెళు తుంటే రోడ్లు, డ్రైన్లు, లైట్లు, కొండ ప్రాంతంలో మెట్లు, పార్కుల అభివృద్ధి, కమిటీ హాల్స్ నిర్మాణం,



రిటైనింగ్ వాల్ నిర్మించారని ప్రజలు సంతోషంగా చెప్పడం తమకు ఆనందం కలిగిస్తుంది అన్నారు.. కృష్ణలంక ఏపీ ఎస్ ఆర్ ఎమ్ స్కూల్లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు ఇండోర్ స్టేడియం నిర్మాణం చేశామని ఆయన చెప్పారు.. కరకట్ట ప్రాంతంలో పైప్ లైన్ ఏర్పాటు చేసి మంచినీటి కష్టాలు తీర్చింది వైసిపి హయాంలోనని గుర్తు చేశారు.. డివిజన్లో 90 కోట్ల సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్ దని కొనియాడారు.. ఇన్ని మంచి కార్యక్రమాలు చేసాము కాబట్టి దమ్ముగా ధైర్యంగా ప్రజల వద్దకు వెళ్తున్నామని టిడిపి నేతలు ఏమి చేశారో చెప్పుకోలేక దాక్కుని తిరుగుతున్నారని దుయ్యబట్టారు.. టిడిపి నేతలు ఇచ్చిన మేనిఫెస్టోలో ఏ ఒక్క హామీని అమలు చేయలేకపోయారని అన్నారు.. ఫీడర్ రోడ్డు మూసివేస్తున్నారని గద్దె రామ్మోహన్ కి సమాచారం అందిస్తే గతంలో స్థానిక ప్రజలను అవమానించిన చరిత్ర అతనిది అని చెప్పారు.. మూడవ డివిజన్లో రోడ్ల మరమ్మత్తుల పనులు జరుగుతుంటే వాటిని అడ్డుకున్న వ్యక్తి గద్దె అనురాధ అని చెప్పారు.. అభివృద్ధి జరగడం లేదంటారు జరుగుతున్న పనులను ఆపేది వాళ్లే అని విమర్శించారు.. ప్రజలపై ఎందుకు కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఆయన ప్రశ్నించారు..ఏం మొహం పెట్టుకొని ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడుగుతారని మీరు అభివృద్ధి పనులు ఆపిన ప్రదేశంలో మీరు తిరగగలరని నిలదీశారు.. 674 కోట్లతో అభివృద్ధి పనులు చేసిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని మీరు చెబుతున్న 2000 కోట్ల అభివృద్ధి పనులకు సంబంధించి ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు.. డొల్ల కబుర్లు చెప్పడం ఇప్పటికైనా గద్దె రామ్మోహన్ ఆపాలని కోరారు.. 2000 కోట్ల అభివృద్ధి పనులు ఎక్కడ ఉన్నాయో కనబడవు ఆ డబ్బులు ఏమైపోయాయి కూడా తెలియదు అన్నట్లు గద్దె రామ్మోహన్ వ్యవహరిస్తున్నాడని చెప్పారు.. గద్దె రామ్మోహన్ కు బాయ్ బాయ్ చెప్పేందుకు తూర్పు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ఇంచార్జ్ మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుప్పాల కుమారి,డివిజన్ అధ్యక్షులు టి.పి రెడ్డి ,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి తోనే అభివృద్ధి సాధ్యం ౨-౦ఎమ్మెల్యే కైలే

పామర్రు ఏప్రిల్ 30 మేజర్ న్యూస్: గ్రామాలలో అభివృద్ధి పనులు జరగాలంటే జగనన్న ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని పామర్రు శాసనసభ్యుడు అనిల్ కుమార్ పేర్కొన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయన పెదపారుపూడి మండలంలోని వివిధ గ్రామాల్లో



పర్యటించారు మండలంలోని వెంట్రప్రగడ, వానపాముల కొర్నిపాడు పాములపాడు తదితర గ్రామాల్లో ఆయన ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థిస్తూ శాసనసభ్యునిగా తనకు, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావుకు సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల్లో ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు.

## అభివృద్ధి వైసీపీ తోనే సాధ్యం

చల్లపల్లి,మేజర్ న్యూస్: గ్రామీణ అభివృద్ధి, రాష్ట్ర ప్రగతి వైసీపీతోనే సాధ్యమని వైసీపీ మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మంగళవారం సాయంత్రం చల్లపల్లిలో వైసీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావు, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బాబు, వైసీపీ రైతు విభాగం ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల జోనల్ ఇంచార్జి కడవకొల్లు నరసింహారావు, ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తనయుడు సింహాద్రి వికాస్ బాబు, కడవకొల్లు నరసింహారావు తనయుడు కడవకొల్లు చైతన్య ఎన్నికల ప్రచారం చేశారు. పడమర వైపు నుంచి బస్టాండ్ సెంటర్, ప్రధాన కూడలి మీదుగా ఎస్.ఆర్.వై.ఎస్.పీ హైస్కూల్ వరకూ దుకాణదారులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో వేలాది మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## సాంబశివరావు కు సన్మానం

చల్లపల్లి,మేజర్ న్యూస్:ఉత్తమ సేవలు అందించిన పంచాయతీ ఈఓ ఆకుల సాంబశివరావు ప్రశంసనీయులని చల్లపల్లి ఎంపీడీఓ ఎన్.నాగలక్ష్మి అన్నారు. మంగళవారం సాయంత్రం చల్లపల్లి మండలం పాగోలు గ్రామ పంచాయతీ ఈఓ ఆకుల సాంబశివరావు ఉద్యోగ విరమణ సందర్భంగా మండల పరిషత్



కార్యాలయంలో సహోద్యోగులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆకుల సాంబశివరావు దంపతులను ఘనంగా సత్కరించారు. పీఆర్ ఏఈ బొప్పన శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ శ్యాంసన్, ఈఓలు పీవీ మాధవేంద్రరావు, బీవీ సుబ్బారావు, కేసీహెచ్ హరీష్, శానిటరీ ఇన్స్ పెక్టర్ కలతోటి సుధాకర్, జూనియర్ అసిస్టెంట్లు సాయిసంధ్య, అనిత, లోహిత, వేముల శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## గన్నవరంలో నియోజకవర్గంలోని

# అరాచకాలను ఓటు ద్వారా అడ్డుకుందాం

హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ : గన్నవరం నియోజకవర్గంలో రోజురోజుకు పెరుగుతున్న అరాచకాలను ఓటు ద్వారా అడ్డుకుందామని బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామ మాజీ సర్పంచ్, వైసీపీ నాయకురాలు ఆళ్ల నాగమణి పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి ఆమె తన



స్వగృహంలో వైసీపీకి చెందిన బీసీ మహిళలతో కలసి మీడియాతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసీపీ తరుపున పోటీ చేసిన వెంకట్రావు స్వల్ప తేడాతో ఓటమి చెందినప్పటికీ నియోజకవర్గంలో ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తూ వారి మంచి చెడులు చూసుకున్నారని తెలిపారు. వెంకట్రావు కు కొద్ది కాలం కెడిసిసి చైర్మన్ గా అవకాశం ఇచ్చి తరువాత పక్కనపెట్టారని చెప్పారు. గత ఎన్నికల్లో దొంగ పట్టాలిచ్చి, దొంగ ఓట్లతో గెలుపొందిన వంశీని వైసీపీలో చేర్చుకోకుండానే ఇన్చార్జిగా బాధ్యతలు ఇచ్చారని, ఇప్పుడు గన్నవరం టిక్కెట్ కూడా ఇచ్చారని గుర్తు చేశారు. ఇటీవల యువగళం పాదయాత్ర సందర్భంగా రంగన్నగూడెం మీదుగా నారా లోకేష్ వెళుతున్న సమయంలో గ్రామంలోని కొంతమంది లోకేష్ ఫోటోను జగన్ కాళ్ళ దగ్గర వేసి ఫ్లెక్సీ ముచడంతో వివాదం చోటు చేసుకుంది ఆ వివాదానికి లోకేష్ తో వచ్చిన నాయకులు కార్యకర్తలు కారణమని గ్రామానికి చెందిన వారు ఎవరు కానప్పటికీ ఎమ్మెల్యే వంశీ ప్రోద్బలంతో గ్రామానికి చెందిన 52 మంది పై అక్రమ కేసులు పెట్టారని తెలిపారు. ఈ కేసు బాధితుల్లో ఇద్దరు తప్ప మిగిలిన వారందరూ వంశీకి ఓట్లు వేసినవారే అని చెప్పారు. ఈ ఘటనలో వెంకట్రావ్ తోపాటు తన భర్త ఆళ్ల గోపాలకృష్ణ పేరుని కేసులో ఇరికించటం దారుణం అన్నారు. కేవలం వంశీ చెప్పిన మాట వినలేదని కక్షతో తన భర్త పై అక్రమ కేసు పెట్టారని ఆరోపించారు. దాడులు, అక్రమ కేసులతో జనాన్ని ఏడిపించే ఇటువంటి వ్యక్తిని చట్టసభలు పంపించకూడదని, మంచి వారినే గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రేపు వంశీ వైసీపీ వారిపైనా కేసులు పెడతారని వైసీపీ వాళ్ళు జాగ్రత్త పడాలని హెచ్చరించారు. అన్నం తినే వాళ్ళు ఎవరు వైసీపీలో ఉండరంటూ వ్యాఖ్యలు చేసిన వంశీ ఇప్పుడేం తింటున్నారని ప్రశ్నించారు. యార్లగడ్డ వెంకట్రావుకు జగన్మోహన్ రెడ్డి తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి వ్యక్తులకు మద్దతు ఇవ్వాలనే ఉద్దేశంతో తామంతా యార్లగడ్డ వెంకట్రావుకు మద్దతుగా ఉంటామని, వైసీపీ శ్రేణులు కూడా మంచి వ్యక్తి అయిన యార్లగడ్డ కు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దారం జాన్సీరాణి, నత్త రత్నకుమారి, నత్త యేసుమ్మా, నత్త మనోహరరాజు, ఆళ్ల సత్యన్నారాయణ, కొలుసు వెంకటేశ్వరరావు, ఆలపాటి లక్ష్మీ పాల్గొన్నారు.

## 14 వ డివిజన్ లో అవినాష్ సోదరీ క్రాంతి ఎన్నికల ప్రచారం

విజయవాడ కృష్ణలంక ,మేజర్ న్యూస్: విజయవాడ తూర్పు నియోజక వర్గం లో మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్,గుణదల సెంటర్ ప్రాంతాలలో దేవినేని సుధీర మరియు కేశినేని హైమ 14 వ డివిజన్,గోవందరాజులు స్కూల్ రోడ్,చినవంతెన సెంటర్ ప్రాంతాలలో దేవినేని క్రాంతి వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకు తిరిగి ఎన్నికల ప్రచారం చేసుకొంటూ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 3వ డివిజన్ కార్పొరేటర్ భీమిశెట్టి ప్రవల్లిక,14వ డివిజన్ కార్పొరేటర్ చింతల సాంబశివరావు మరియు డివిజన్ అధ్యక్షులు, వైసీపీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# 8వ డివిజన్ లో అవినాష్ కు ,నాని కి మద్దతు గా కేశినేని హైమ ఎన్నికల ప్రచారం

విజయవాడ కృష్ణలంక ,మేజర్ న్యూస్: విజయవాడ తూర్పు నియోజకవర్గం,8 వ డివిజన్, పీ%డ%టీ కాలనీ పరిసర ప్రాంతాలలో విజయవాడ పార్లమెంట్ వైయస్సార్సీపీ అభ్యర్థి, ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ విజయాన్ని కాంక్షిస్తూ ఎంపీ కేశినేని నాని కుమార్తె కేశినేని హైమా ప్రతీ గడపకు వెళ్లి సీఎం వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల గురించి, మేనిఫెస్టోను వివరిస్తూ ఎంపీగా కేశినేని నాని కి,ఎమ్మెల్యేగా దేవినేని అవినాష్ కి రెండు ఓట్లు "ఫ్యాన్" గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్ధించారు. ఈ పర్యటనలో వైయస్సార్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
బుధవారం 01
మే 2024

## తెలుగుదేశం పార్టీతోనే సుస్థిర పాలన

పామర్రు ఏప్రిల్ 30 మేజర్ న్యూస్:తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు పూర్తిస్థాయిలో అందుతాయని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల సంయుక్త అభ్యర్థి వర్ల



కుమార్ రాజా పేర్కొన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయన పమిడిముక్కల మండలంలోని కృష్ణాపురం మామిళ్ళపల్లి అగినపర్రు వీరంకి అమీర్ పురం పైడికొండలపాలెం పమిడిముక్కల గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఓట్ల అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తెలుగుదేశం జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## రూ. 50 వేల ఆర్థికసాయం అందించిన వంశీ మోహన్

హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ : బాపులపాడు మండలం, పెరికీడు గ్రామ వాస్తవ్యులు అప్పారావు కుమారుడు మాదే బాబు అను వ్యక్తి గత కొంతకాలంగా బోధకాలుతో ఇబ్బంది పడుతున్నారనీ తన కాలు పూర్తిగా పాడవడంతో పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ లో వైద్యం అందుకుంటున్నాడని .



మెరుగైన చికిత్స కోసం గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీ మోహన్ నీ ఆశ్రయించగా హైదరాబాదులో ఉన్నటువంటి నిమ్స్ హాస్పటల్ కు మెరుగైన చికిత్స కోసం వారి సొంత ఖర్చులతో తరలించడం జరిగింది. ఆస్పత్రి వైద్య ఖర్చులు నిమిత్తం 50 వేల రూపాయలను మండల పార్టీ కార్యాలయం లో బాపులపాడు మండల వైస్సార్సీపీ అధ్యక్షులు నక్కా గాంధీ, మండల వైస్సార్సీపీ కన్వినర్ ఆవిర్నేని శేషగిరిరావు చేతుల మీదగా ఆర్థిక సాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కైలే విజయాన్ని కాంక్షిస్తూ కుటుంబ సభ్యుల ప్రచారం

పామర్రు ఏప్రిల్ 30 మేజర్ న్యూస్:పామర్రు నియోజకవర్గంలో వైయస్సార్ సిపి తరపున పోటీ చేస్తున్న స్థానిక శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్



విజయాన్ని కాంక్షిస్తూ కుటుంబ సభ్యులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు ఇందులో భాగంగా మంగళవారం ఆయన సోదరి కే అనిత మొవ్వ మండలం పెద్దముత్తేవి గ్రామంలో విస్తృతంగా పర్యటించి ఓట్లను అభ్యర్థించారు అలాగే అనిల్ కుమార్ సతీమణి కైలే హేమ లీనా పామర్రు మండలం పోలవరం గ్రామంలో ఇంటింటికి తిరిగి తన భర్తకు ఓట్లు వేయాలని ఓట్లు వేసి తిరిగి గెలిపించాలని కోరారు కోరారు ఓటర్లను కోరారు.



# జగన్ కి మ్యానిఫెస్టో భగవద్గీత, బైబిల్, ఖురాన్ తో సమానం : షేక్ ఆసిఫ్

విజయవాడ పశ్చిమ, మేజర్ న్యూస్ :పశ్చిమ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 43వ డివిజన్ కార్పొరేటర్ బాపటి కోటిరెడ్డి ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపార కూడలి ఐరన్ యార్డ్ వ్యాపారస్తులను, ముఠా కూలీలను, ఆసిఫ్ కలిసి రాబోవు ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి మద్దతు ఇవ్వవలసిందిగా కోరుతూ, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో జగన్మోహన్ రెడ్డికి, తనని గెలిపించాలని ఆసిఫ్ విన్నవించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ సుజనా చౌదరి మా పార్టీ మ్యానిఫెస్టోను విమర్శించారని, అసలు మ్యానిఫెస్టోను మీరు, మీ గురువు నమ్మరు. ఎందుకంటే మీకు మ్యానిఫెస్టో అంటే ప్రజలను మోసం చేసే ఒక ఆయుధం. 2014 మీరు టీడీపీలో ఉండగా మీ గురువు, వెన్నుపోటు వీరుడు చంద్రబాబు 600 లకు పైగా హామీలతో మ్యానిఫెస్టోను 40 పైగా పేజీల్లో అందంగా గ్రాఫిక్స్ తో తయారు చేసి మాయమాటలు, దొంగ హామీలతో అధికారంలోకి వచ్చారు. తర్వాత ప్రజలను నిలువునా ముంచి మీ మ్యానిఫెస్టో కనిపించకుండా మాయం చేశారు. ఇక ఇప్పుడు మీరు ఆశ్రయం పొందిన పార్టీకి మ్యానిఫెస్టో అంటే అది సింగిల్ అజెండా. అదే మతం పేరుతో రాజకీయం.కానీ మాకు, మా పార్టీ అధినేత వైఎస్ జగన్ కి మ్యానిఫెస్టో అంటే




భగవద్గీత, బైబిల్, ఖురాన్ లతో సమానం. మేం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వనివి కూడా చేశాం. అందుకే ధైర్యంగా మీకు మా ప్రభుత్వంలో మంచి జరిగితేనే ఓటు వేయండి అని అడుగుతున్నాం. అదీ మేం మ్యానిఫెస్టోకు ఇచ్చే గౌరవం. ప్రజలపై చూపించే ప్రేమ. మేం అమలు చేసిన పథకాలు ప్రజలకు మేలు చేశాయనే నమ్మకం.మేం ప్రజలను నమ్ముకున్నాం. మీరు కూటమి.మోసాన్ని నమ్ముకున్నారు. మేం మా మ్యానిఫెస్టోను నమ్ముకున్నాం. మీరు క్యారెక్టర్ ను అమ్ముకునే పెయిడ్ పొలిటీషిన్లను నమ్ముకున్నారు. అదీ మీకు, మాకు తేడా.మీకు, మీ గురువుకి, ఆయన దత్తపుత్రుడుకి దమ్ముంటే 2014లో మీ కూటమి మ్యానిఫెస్టోను తీసుకుని అమలు చేసిన హామీలను ప్రజలకు వివరించి మీ పాలనలో మంచి జరిగితేనే ఓటు వేయండి అడగండి చూద్దాం అని సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రజైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జమల పూర్ణమ్మ, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ గౌస్ మొహిద్దిన్, రాష్ట్ర మాజీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్, కార్పొరేటర్లు చలపతిరావు, ప్రముఖ వ్యాపారస్తులు సయ్యద్ నాసర్, డివిజన్ నాయకులు బట్టిపాటి శివ, మాదాల తిరుపతిరావు, సూరసాని రామిరెడ్డి, దేవి రెడ్డి ఆంజనేయ రెడ్డి, కేసరి చిన్నోడు, సాని కొమ్ము కొండారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# అవినాష్ గెలుపు కోసం డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ ఎన్నికల ప్రచారం

విజయవాడ కృష్ణలంక ,మేజర్ న్యూస్: విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 15 వ డివిజన్ రామలింగేశ్వర నగర్ లోనీ కృష్ణవేణి రోడ్డు, శివశంకర్ రోడ్డు,ప్రాంతంలో స్థానిక సీనియర్ నాయకులుమాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు , వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి విజయవాడ డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ గడప గడపకి వెళ్లి ఈ నాలుగున్నర ఏళ్ల జగనన్న ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల గురుంచి వివరించి,చేసిన మంచిని చూసి రాబోయే ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ కు మరియు ఎంపీ కేశినేని శ్రీనివాస్ కి ఓటు వేయాలని ఆమె ఓటర్ల ను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు, డివిజన్ ప్రెసిడెంట్,వెంకటరెడ్డి,నాయుడు, డాక్టర్ రాజు, వెంకయ్య నాయుడు, మోహన్రావు,ఆబ్బు,దశరధరామయ్య, కాటూరి మోహన్రావు,రామ లక్ష్మణ్,,సత్యనారాయణ,కామేష్ ,మూర్ల నాగభూషణ్,శీను,రాజు, రంగాడు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజలకు మెరుగైన సంక్షేమ పథకాలను అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

### కిరణ్ మూర్తి క్రిస్టియన్ మైనారిటీ నియోజవర్గ ప్రధాన కార్యదర్శి

హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ : బాపులపాడు మండలం, బాపులపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ సరిపల్లి కమల కిరణ్ ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ ఏరియా, కృష్ణనగర్, తారకరామారావు కాలనీ, మహాత్మా గాంధీ నగర్, నూజివీడు రోడ్డు ప్రాంతాలలో వైస్సార్సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గన్నవరం నియోజకవర్గ ఆశ జ్యోతి, అభిమానుల గుండె చప్పుడు, గన్నవరం నియోజకవర్గ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డా. వల్లభనేని వంశీమోహన్ కి మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రజల క్షేమం వారి సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలు అందించాలని గడప గడప కు వెళ్తూ సంక్షేమ పథకాల కరపత్రాలను అందచేశారు. దళితుల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని విజయవాడ నడి బొడ్డున భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం సాక్షి గా గుండె మీద చెయ్యివేసుకొని చెప్పగలమని అదేవిధంగా అన్ని వర్గాల ప్రజలకు వివిధ సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపారాని గన్నవరం నియోజకవర్గం క్రిస్టియన్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి కొమరవెల్లి కిరణ్ మూర్తి అన్నారు. ఈ కార్యక్రమం లో గన్నవరం నియోజవర్గ క్రిస్టియన్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి కొమరవెల్లి కిరణ్ మూర్తి,కొల్లు వెంకట్రావు, కట్ట వాసు, షేక్ రఫీ,వైస్సార్సీపీ గ్రామ నాయకులు, భారీ ఎత్తున మహిళలు, వైస్సార్సీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# అవనిగడ్డ నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమికి భారీ షాక్

అవనిగడ్డ ,మేజర్‌న్యూస్: కోడూరు మండలంలో టిడిపి జనసేన పార్టీల నుంచి వైసీపీలోకి భారీగా చేరికలు.కోడూరు మండలం సాలెంపాలెం, నారేపాలెం, నక్కవానిదారి గ్రామాల నుంచి  వైసీపీలో చేరిన 150 కుటుంబాలు లికండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబుఈ సందర్భంగా అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్ల ఆయన ప్రభుత్వం పట్ల ప్రజలు విశ్వాసం కలిగి ఉన్నారని అన్నారు.ప్రతిపక్ష పార్టీలన్నీ ఒకటై కూటమిలా వచ్చిన రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ మరల వైసీపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.కోడూరు మండల ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 22ఏ భూముల సమస్య నుంచి విముక్తి కల్పించడమే కాక అవనిగడ్డ కోడూరు ప్రధాన రహదారికి శంకుస్థాపన చేసి పనులు శరవేగంగా జరిగేలా చర్యలు చేపట్టాం అని అన్నారు.గత ప్రభుత్వం రైతుల పండించుకుంటున్న పంట భూములను చుక్కల భూములుగా చూపించి రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తే నేను అడిగిన వెంటనే చుక్కల భూముల సమస్యను పరిష్కరించిన జగన్మోహన్ రెడ్డి పై నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరూ కూడా విశ్వాసం విధేయతను కలిగి ఉన్నారని అన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా ఉండే పార్టీ రైతుల పట్ల విశ్వాసం విధేయతను కలిగి ఉండటంతో పాటు రాష్ట్ర మహిళలకు అండగా ఉన్న ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.రేపు జరగబోయే ఎన్నికలలో  నియోజకవర్గంతో పాటు రాష్ట్రం మొత్తం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయమని అన్నారు.కోడూరు మండలం నుంచి వైసీపీలోకి భారీగా చేరికలు జరగటంతో కూటమి అభ్యర్థుల్లో మొదలైన




ఆందోళన పేరుతో ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్న తెలుగుదేశం జనసేన పార్టీల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గెలవడం ఖాయమని రమేష్ బాబు ఈ సందర్భంగా అన్నారు. కరోనాలాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా నియోజకవర్గ ప్రజలకు తాను అండగా ఉన్నానని మరల నియోజకవర్గ ప్రజలు తనని గెలిపిస్తే ఎలాంటి విపత్కర పరిస్థితుల్లోనైనా ప్రజలకు అండగా ఉంటానని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తననీ మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావును గెలిపించాలని కోరారు.రాజకీయ స్వలాభం కోసం పార్టీలుమారి విపత్కర పరిస్థితుల్లో కంటికి కనపడకుండా ప్రజలను పట్టించుకోకుండా నేడు ప్రజల వద్దకు వెళ్లి ఓటు ఎలా అడుగుతున్నారని కూటమి అభ్యర్థులను ప్రశ్నించారు.కూటమి అభ్యర్థులు చెప్పే మాయమాటలు నమ్మే పరిస్థితిలో నియోజకవర్గ ప్రజలు లేరని కుల మత పార్టీల భేదాలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుంది అని అన్నారు.నూతనంగా పార్టీలో చేరిన గ్రామస్తులు మాట్లాడుతూ...22%ఖ% చుక్కల భూములను పరిష్కరించిన అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు గారు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు మాకు దైవం కంటే ఎక్కువ అని అన్నారు.పార్టీలతో సంబంధం లేకుండా కులాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని  గెలిపించేందుకు మేమంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అన్నారు.ఓట్ల సమయంలో మా వద్దకు వచ్చి మాయ మాటలు చెప్పే నాయకులు మేము విపత్కర పరిస్థితిలో ఉన్నప్పుడు మా వద్దకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు?

మా సమస్యలను పరిష్కరించి విపత్రిక పరిస్థితుల్లో మాకు అండగా నిలబడిన సింహాద్రి రమేష్ బాబు గారిని నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించేందుకు మేము ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కోడూరు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 9,10 వార్డులలో ప్రచారం

ఉయ్యూరు,మేజర్‌న్యూస్: పట్టణంలోని 9,10వ వార్డులలో  ఇళ్లను సందర్శిస్తూ " గడప గడపకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ " కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి  అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ ఏమైనా సమస్యలు ఉంటే త్వరలో పరిష్కారం చూపుతామని జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్,  జోగి రేష్మ ప్రియాంక హామీఇచ్చారు.





# ప్రతి అడుగు పెనమలూరు నియోజకవర్గం అభివృద్ధి వైపు

వేల్పూరు గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో జోగి రమేష్ కంకిపాడులి, మేజర్‌న్యూస్: మండలంలోని వేల్పూరు గ్రామంలో ఎన్నికల ప్రచార పర్యటనలో భాగంగా ప్రతి ఒక్కరిని కలుసుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ, గ్రామంలో ఉన్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని  జోగి రమేష్  హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జి.కొండూరులో హారతులు ఇచ్చి ఘనస్వాగతం పలికిన మహిళలు

జి.కొండూరు, 30.04.2024:జి.కొండూరులో మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మైలవరం తెదేపా మహాకూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గారు, విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని) గారు,  మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహన్రావు (గాంధీ) ఈ సందర్భంగా వారికి ఘన స్వాగతం లభించింది. అందరూ సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు.పేదల సంక్షేమం కోసం, ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి ఎన్డీఏ మహాకూటమికి విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు.



# .జగన్‌కు ఓటు వేస్తే పథకాలు కొనసాగుతాయి...

## 34వ రోజుకు చేరుకున్న ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం

నందివాడ 30 : ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం 34వ రోజుకు చేరుకుంది. నందివాడ మండలంలోని రుద్రపాక, గాజులపాడు, గోపాలపురం, బండివానిగూడెం గ్రామాల్లో ఉదయం పూట ప్రచారం పూర్తి చేసిన ఎమ్మెల్యే కొడాలి నాని.....పోలుకొండ శంకరం పాడు గ్రామాల్లో సాయంత్రం ప్రచారం నిర్వహించారు. ముందుగా ప్రచారం ప్రారంభించిన రుద్రపాక గ్రామంలో ఎమ్మెల్యే కొడాలి నానికు వైఎస్ఆర్సిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో గ్రామ గ్రామాన గజ మాలలతో ప్రజానీకం....వైసిపి శ్రేణులు ఎమ్మెల్యే కొడాలి నానికు ఘన స్వాగతం పలికారు.ప్రజలకు అభివాదాలు చేస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నానికు, అడుగడుగునా మంగళ హారతులతో మహిళా సోదరీమణులు స్వాగతం పలుకగా,పూల మాలలతో ప్రజానీకం అభినందనలు తెలిపారు. ప్రచారంలో భాగంగా గ్రామాల్లోని దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించిన



ఎమ్మెల్యే కొడాలి నాని.... క్రైస్తవ చర్చిల్లో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. వైసిపి ప్రభుత్వం చేసిన మంచిని..... ఎమ్మెల్యే నాని చేసిన వ్యక్తిగత సహాయాన్ని గుర్తు చేసుకుంటు స్థానిక ప్రజానీకం ఎమ్మెల్యే కొడాలి నానికు వివిధ రూపాల్లో తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. వివిధ వర్గాల ప్రజానీకంతో మమేకమవుతు ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నానీకు పూల వర్షాలు కురిపిస్తూ గజమాలలు వేస్తూ పార్టీ నాయకులు... అభిమానులు ఎమ్మెల్యే కొడాలి నానిపై తమకు ఉన్న అభిమానాన్ని చాటుకుంటున్నారు. పలుచోట్ల ఆయా ప్రాంతాల పెద్దలు....నాయకులు... అభిమానులు.... ప్రజలు.... ఎమ్మెల్యే కొడాలి నానిను తమ ఇళ్లలోకి ఆహ్వానిస్తూ ఆత్మీయ ఆతిథ్యం ఇవ్వడమే కాక..... వివిధ రూపాల్లో ఆత్మీయ సత్కారాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ నాయకుడంటే ప్రజల్లో నమ్మకముండాలి.. ఒక మాట చెప్తే చేస్తాడన్న నమ్మకం ఆ నాయకుడిపై ఉండాలన్నారు.. ఈ 58 నెలల కాలంలో సిఎం జగన్ మీ అందరి సమక్షం వైపు ఉన్నాడు.....మరోవైపు గతంలో 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసినా పేదలకు మేలు చేయని పెత్తందారీల పక్కన ఉన్నాడని ఎమ్మెల్యే నాని అన్నారు.ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలు మాత్రమే కాదు.. జగన్‌కు ఓటు వేస్తే పథకాలు కొనసాగుతాయి.. చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలకు ముగింపేనని ఎమ్మెల్యే నాని పేర్కొన్నారు. 2004లో జాబు రావాలంటే బాబు రావాలని చంద్రబాబు చెప్పిన మాటలు విని ఓటేస్తే ఏం జరిగింది..? సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చామని ఎమ్మెల్యే నాని అన్నారు.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొత్తం నాలుగు లక్షలు ఉద్యోగాలు ఇస్తే... జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2.30 లక్షల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. బాబు రిపోర్ట్ బోగస్ రిపోర్టు కాదా అని కొడాలి నాని ప్రశ్నించారు.రైతు రుణమాఫీ పై తొలిసంతకం అన్నాడు.. బ్యాంక్ లలో పెట్టిన బంగారం వేలం వేయించాడు.. ఇన్ టైమ్ లో రైతులకు ఏ ఒక్క మంచి పని అయినా చేశాడా ? అని ఎమ్మెల్యే నాని అన్నారు.వ్యవసాయం దండగ అని చెప్పింది చంద్రబాబు కాదా..? రైతులకు ఉచిత కరెంటు ఇస్తే ఆ తీగల మీద బట్టలు అరేసుకోవాలి చెప్పిన మాటలు చంద్రబాబువి కాదా? అని ఎమ్మెల్యే కొడాలి నాని మండిపడ్డారు. చంద్రబాబు చేసిన అభివృద్ధి రాష్ట్రంలో ఏ మూలైన కనిపిస్తుందా..? అని ప్రశ్నించారు. గ్రామ స్వరాజ్యానికి అర్థం చెబుతూ సచివాలయాలు కట్టింది ఎవరు..? ప్రతీ గ్రామానికి ఫైబర్ గ్రిడ్, డిజిటల్ లైబ్రరీ.. నాడు నేడు తో బడులు, ఆస్పత్రులు బాగుపడ్డాయి.. రాష్ట్రంలో కొత్తగా 16 మెడికల్ కాలేజీలు వచ్చాయి.. కొత్తగా నాలుగు పోర్టులు.. ఫిషింగ్ హార్బర్ లు వస్తున్నాయి ఇవన్నీ తీసుకొచ్చింది సీఎం జగన్ కాదా.... ఇదంతా అభివృద్ధి కాదా అని కొడాలి నాని ప్రతిపక్షాలను ప్రశ్నించారు. డెవలప్మెంట్ విషయంలో కూడా చంద్రబాబుది బోగస్ రిపోర్ట్.. సీఎం జగన్ ది ప్రోగ్రెస్ రిపోర్ట్ గా కొడాలి నాని అభివర్ణించారు. ఎన్నికల ప్రచారంలో నందివాడ మండల ఎంపీపీ పేయాల ఆదాం, జడ్పిటిసి కందుల దుర్గాకుమారి, ఏపీ టూరిజం డైరెక్టర్ నగుళ్ళ సత్యనారాయణ, కో-ఆపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ కొండపల్లి రంగారెడ్డి, గుడివాడ నియోజకవర్గం బూత్ కమిటీ ప్రెసిడెంట్ బట్టిపాటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు గుత్తా సత్యనారాయణ (చిన్ని), గుజ్జుల చైతన్య జ్యోతి, సచివాలయ కన్వీనర్ చైర్మన్ దేశిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి కమిటీ చైర్మన్ కొండపల్లి కుమార్ రెడ్డి, సర్పంచులు వసంతల సత్యవతి, గూడపాటి రజిని, జాజుల జోత్స్న, లిరుద్రపాక, గాజులపాడు, గోపాలపురం, బండివానిగూడెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులులి మాజీ సర్పంచ్ బేతపూడి నవరత్నరాజు, పోలిమెట్ల సంతోష్ కుమార్, పోలిమెట్ల జాన్, గుత్తా కృష్ణ బాబు, ఇంటి తంబి, జంగం లాజరు, జంగం



దేవమాత, పోలిమెట్ల మేరిమ్మ, గడ్డం సునీత, జంగం చక్రి, జంగం హెజరా, జక్కుల వినోద్, దాసరి పూర్ణ, పోలిమెట్ల థామస్, కొండిపోగు మరియదాసు, జంగం మరియదాసు, సదర్ల విజయ్ కుమార్, గోగం సుబ్బారావు, గడ్డం జోజి, పోలిమెట్ల జోజి, గంగాధర్ రావు, చేబోయిన హరిబాబు, చేయబోయిన మూర్తి, షేక్ బన్ను, షేక్ నన్ని, చేబోయిన హరిబాబు, చేయబోయిన శ్రీనివాస రావు, ఎండ రాము, %ూ% వెంకటేశ్వరరావు, మెకానిక్ ప్రసాద్, చేబోయిన శ్రీనివాసులు, చేబోయిన చిన్న సుబ్బయ్య, చేబోయిన బాలకోటయ్య, చేబోయిన బాలాజీ, చింత వెంకటేష్, గూడవల్లి గంగాధర్ రావు, ధోనె విజయ్, బండి కుసుమ, కారే ఆదిబాబు, వెంకటేశ్వరరావు, బండి చంద్ర లీల, కాటంరాజు, బండి నాగరాజు, కర్రె కృష్ణవేణి, లినందివాడ మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులులి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మొండ్రు వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట నాగరాజు, కందుల నాగరాజు, చింతాడ నాగూరు, పరిమి అమృత బాబు, పామర్తి మురళీకృష్ణ, బేతపూడి నవరత్నరాజు, రాజులపాటి చంద్రశేఖర్, కొండపల్లి చంద్రశేఖర రెడ్డి, కటికల సూర్యచంద్ర, రాజేష్, పూడి సుధాకర్ రావు, సకలాబత్తిన దిలీప్ కుమార్, మేడేపల్లి ప్రసాద్, పేయల శివ, నియోజకవర్గ పరిధిలో గుడివాడ టౌన్, రూరల్, , గుడ్లవల్లేరు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, కొడాలి నాని అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

# తెదేపా మ్యానిఫెస్టోతో వైకాపాలో వణుకుపుట్టింది

18వ డివిజన్ ప్రచారంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్

విజయవాడ తూర్పు ,మేజర్ న్యూస్ : గతంలో ఎన్నడూ లేని విధంగా దూరదృష్టితో పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా కూటమి మ్యానిఫెస్టోను చూసి ప్రజలు సంతోషపడుతుంటే వైకాపా వారికి మాత్రం వెన్నులో వణుకు పుట్టిందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.మంగళవారం 18వ డివిజన్ రాణిగారితోట వారధి గంగానమ్మ గుడి ఏరియాలో తనను ఎమ్మెల్యేగా, కేశినేని చిన్నిని ఎం.పిగా గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ జగన్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోతో ఆపార్టీలో పోటీ చేసే అభ్యర్థులు అయోమయం లోకి వెళ్లారని, నేడు చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టోతో వైకాపా వారికి చెమటలు పట్టి వైకాపా తరుపున పోటీ చేసే అభ్యర్థులు బయపడుతున్నారన్నారు. గతంలో ఎందరో ముఖ్యమంత్రులుగా పనిచేశారని వారంతా కూడా వికలాంగులకు పెన్షన్ను సాధరణ పెన్షన్ కంటే ఎక్కువ ఇచ్చేవారని, కాని జగన్ ఒక్కరే వికలాంగులకు కూడా సాధారణ పెన్షన్ మాత్రమే ఇచ్చి వారిని మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వికలాంగు పెన్షన్ రూ.6 వేలు, పూర్తి స్థాయి వికలాంగులు రెండు చేతులు, రెండు కాళ్ళు, రెండు కళ్ళు లేని వారికి రూ.10 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. బి.సిలకు 50 సం.లకే పెన్షన్, మహిళలకు ఆడబిడ్డ నిధి క్రింద నెలకు 1500లు, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలను ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. రాణిగారితోటలో గతంలో రెండు చోట్ల అన్న క్యాంటీన్ ద్వారా వృద్ధులు, కార్మికులు, పేదల ఆకలి తీరిస్తే జగన్ వాటిని తీసివేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకా అవే ప్రాంతాల్లో మళ్ళీ అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తామన్నారు. పండుగ సమయాల్లో ఇచ్చే రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక, సంక్రాతి కానుకలతో పాటు పెళ్లి కానుకలు కూడా పునరుద్దరించడం జరుగుతుందన్నారు. బి.సి స్లబ్లోన్ ద్వారా సుమారు లక్ష కోట్లు ఖర్చు పెట్టేందుకు చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారన్నారు. సర్వేల్లో ఏ జిల్లా చూసినా జిల్లాకు జిల్లాలు కూటమి అభ్యర్థులు స్వీప్ చేస్తూ గెలవబోతున్నారని చెబుతున్నా యన్నారు. వచ్చే ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి తనను, కేశినేని చిన్నిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని గద్దె రామమోహన్ ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో పరిశీలకులు వెలగపూడి శంకరబాబు, వేముల దుర్గారావు, వేమలు వెంకటేష్, ముఖేష్ రెడ్డి, గోగుల రమేష్, మైలమూరి పీరుబాబు, కొక్కెర తిరుపతయ్య, భవానీ తదితరులు పాల్గొన్నారు.

